VISALAANDHRA VIJAYAWADA PHONE No. 376

4 పేజీలు 6 నయాపైసలు రిజిష్టరు నెం. 193

విశాలాంధ్ర

సంపుటి 8] విజయవాడ • 6 జూలై 1959 • సోమవారం [సంచిక 87

Iris Inks for ALL PENS IN FIVE COLOURS

ఐరిస్ సిరాలు
ఫౌంటెన్ కలాలకు చాలా మంచివి.
తయారు చేయువారు:
Research Chemical Laboratories,
Madras-4, Bangalore-3, New Delhi-1.

పశ్చిమ గోదావరి జిల్లాలో బస్ జాతీయకరణ కార్యక్రమం

విజయవాడ, జూలై 4

బస్ జాతీయకరణ కార్యక్రమం ఇక పశ్చిమ గోదావరిజిల్లాలో ఇప్పుడు ప్రారంభిస్తారని ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణాసంస్థ ముఖ్యోద్యోగి శ్రీ 'సుకవిప్రసాద్' విజయవాడ రోటరీక్లబ్‌లో ప్రసంగిస్తూ అన్నారు. ప్రైవేటు బస్‌లకువలెనే ప్రభుత్వ బస్‌లు కూడా అన్ని పన్నులు స్వీకరించడంవలన ఇటీవల రేట్లు పెంచబడినవని ఆయన అన్నారు.

కేరళ దౌర్జన్యకాండకు కాంగ్రెసు పార్లమెంటరీబోర్డుదే బాధ్యత

పాలఘాట్ పత్రికావిలేఖరుల గోష్ఠిలో శ్రీ ఎ.కె. గోపాలన్, శ్రీ రణదివేల స్పష్టీకరణ

ప్రతిపక్షాల దురంత చర్యలకు కేరళ ప్రజలలో తీవ్ర నిరసన బయలుదేరుతున్నట్లు వెల్లడి

పాలఘాట్, జూలై 4

కేరళలో నేడు జరుగుతున్న దౌర్జన్య కార్యకలాపాలకు కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డుదే పూర్తిబాధ్యత అని భారత కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ ఎ. కె. గోపాలన్, శ్రీ రణదివే నేడిక్కడ పత్రికా విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ స్పష్టం చేశారు.

వారింకా ఈ విషయాలు చెప్పారు:

పాఠశాలలద్వారా, బస్సులద్వారా విద్వేషం చేయకపోవడానికీ, మూడవప్రాయంగా విద్వేషంగుచేయాలని కేరళ కాంగ్రెసు వాదులకు కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు సూచన లిచ్చింది. అయినా, కేంద్రంతప్పకుండా జోక్యాలు కలుగచేసుకుంటుందనీ, ఉద్యమాన్ని ఉధృతంచేయాలనీ, ఢిల్లీనుండి రాగానే కేరళ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీశంకర్ ప్రకటన చేశారు. తీరవలన, ఇప్పుడు దౌర్జన్య కార్యకలాపాలు పాలు పాలుగుతున్నాయి.

"విద్యా సంస్థల్లోకి ఉద్యమకారులు దౌర్జన్యంగా ప్రవేశిస్తున్నారు. పిల్లలపై కాల్లు విసురుతున్నారు. వారిని కొడుతున్నారు. బస్సులపై కాల్లు ప్రయోగిస్తున్నారు. లోపలికి పట్టు బలవంతంగా పన్నులు వసూలు చేస్తున్నారు.

కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు తీర్మానమూ, శంకర్ ప్రకటనా, కేరళ ప్రభుత్వ ఉద్యోగులను నిష్పక్షపాత పరిధి దయ"

ఏదోకొన్ని ప్రతిపక్ష పార్టీలు పోరాటం కాబట్టి గడువు పూర్తి కాకుండా అధ్యక్షులే ఎన్నికలు పెట్టాలనడం ఏ సూత్రంలోనూ లేదు. కాబట్టి కాంగ్రెసుపట్టుతో అందు కనుకతిరిగే సూత్రంతోనే, కేరళ ప్రభుత్వం రాజీనామాచేయనీ, వారిద్దరూ చెప్పారు.

"కేరళలో ప్రజా వెల్లువ లేకేలేదనీ, అక్కడ ఉన్నది కేవలం కుతంత్రకత్వమనీ, అందువలన, రాజ్యాంగ నిబంధనలను పక్కన పెట్టి కేంద్రప్రభుత్వం జోక్యం చేసుకోవడమే ఒకటే కేంద్రం జోక్యం చేసుకొనదనీ చెబితే, కాంగ్రెసువారి ప్రభుత్వాలను భారతదేశంలో కాంగ్రెసు సమీందదేది తప్పవుతుంది. ఆ విధంగా కేంద్రం జోక్యం చేసుకుంటే, ఇతర రాష్ట్రాల్లో కేరళలో జరుగుతున్నట్టి చాల తీవ్రమైన చర్యలను ప్రారంభించడం అవుతుంది. అంతేకాదు ప్రజాస్వామ్యం యుతంగా మరిపాలించేందుకు కాంగ్రెసుఏమాత్రం తగదని రుజువుతుందని" శ్రీ గోపాలన్, రణదివే అన్నారు.

కాంగ్రెసు, కేరళకు చ్చ, ఇతర రాజకీయ పార్టీలకు చెందిన కిరాయి మనుష్యులతో ఈ ఉద్యమాన్ని కేంద్రీకరణపుతున్నారనివారన్నారు. వారు కొనసాగిస్తున్న దౌర్జన్యాన్ని అన్ని తరగతులప్రజలు వ్యతిరేకిస్తున్నారు. ఈ ఉద్యమం తప్పకనీస్థితి కారిపోతుంది. కేరళ ప్రభుత్వం ఏమీ భిన్నాభిన్నం కాలేదని వారన్నారు.

కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు తీర్మానం
రాజాజీ వ్యాఖ్య

బొంబాయి, జూలై 4

కేరళలో కాలా పరిస్థితిని గురించి, కొత్తగా ఎన్నికలు జరపాలని సూచిస్తూ కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు చేసిన తీర్మానాన్ని గురించి మీ అభిప్రాయ మేమిటని నేడిక్కడ శ్రీ సి. రాజగోపాలాచారిని పత్రికా విలేఖరులు అడుగగా, "ఆ విషయమంతా నేను ప్రధాని నెహ్రూకి వదలిపెడుతున్నాను" అని చెప్పారు.

స్వతంత్ర పార్టీ నాయకులు శ్రీ సి. రాజగోపాలాచారి, ప్రొఫెసర్ ఎన్. జి. రంగా, శ్రీ వి. వి. మీనన్ మద్రాసునుండి నేడు ఇక్కడికి వచ్చారు.

శ్రీ రాజగోపాలాచారి ఇక్కడ మూడురోజులు వుంటారు. తమ కొత్త పార్టీ నిబంధనలపరచడానికై ఉపన్యాసాలు ఇస్తారట.

కేరళ చర్చిల మొండితనం

తిరువనంతపురం, జూలై 4

కేరళలోని క్రైస్తవుల వైఖరిని ఖండిస్తూ లెంగుళూరునుండి ఇటీవల ప్రకటనచేసిన అఖిలభారత క్రైస్తవ సంఘ నాయకులకు కేరళ పరిస్థితులను గురించి ఏమీ తెలియదని కేరళలోని క్రైస్తవ నాయకులు కొందరు నేడిక్కడ ప్రకటనచేశారు.

కేరళప్రభుత్వం చెప్పినట్లు ఉద్యోగులు చేయరాదట
శ్రీ పనంపల్లి గోవిందమీనన్

తిరువనంతపురం, జూలై 4

అధికారంలో ఉన్న పార్టీ చెప్పినట్లు కేరళలో సివిలు ఉద్యోగులూ, పోలీసు ఉద్యోగులూ ప్రవర్తిస్తే ప్రజాస్వామ్యం అంతరించినట్లేనని, కేరళ కాంగ్రెసు నాయకుడు పనంపల్లి గోవిందమీనన్, పోలీసు కాల్పులకు నిరసన పథంలో ప్రసంగించారు.

కార్మిక శ్రేయస్సుకై కేరళ ప్రభుత్వం చేసిన అనన్య కృషి
ఆంధ్ర కార్మికలోకం అండగా నిలబడాలని విజ్ఞప్తి

విజయవాడ, జూలై 4

కార్మికవర్గ క్షేమం కొరకు అద్వితీయ కృషిచేసిన కేరళ ప్రభుత్వాన్ని కూలద్రోయాలని ప్రతిపక్షాలు సాగించే కుట్రను ఆంధ్ర దేశంలోని కార్మికులంతా ఖండించవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ ఆంధ్రప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ సహాయ కార్యదర్శి శ్రీ జోస్యభట్ల సత్యనారాయణగారు ఒక ప్రకటన చేశారు

అందులో యిలావుంది:

కేరళలో గ్రామీణ కార్మికుల ప్రయోజనాలను గురించి ఆలోచించి తగు చర్యలు తీసుకుంటున్నది ఒక్క కేరళ ప్రభుత్వంమాత్రమే కావడంవల్ల కేరళలోని ప్రస్తుత పరిణామాలపట్ల ఆంధ్ర కార్మికవర్గం చాల ఆందోళన చెందుతోంది.

కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వమూ, ఇతర రాష్ట్రాలలోని కాంగ్రెస్ మంత్రివర్గాలూ, అంగీకరించకపోయినా కేరళప్రభుత్వం, బోనస్‌ను కార్మికుని వేతనంలో ఒక భాగం (డిఫర్డ్ పే)గా గుర్తించి, లాభనష్టాలతో నిమిత్తంలేకుండా కనీసం ఒక నెల వేతనాన్ని బోనస్‌గా యివ్వాలని యజమానులను ఆదేశించింది. గత రెండు సంవత్సరాల పరిపాలనలో కొన్ని పరిశ్రమల్లో 8% నుండి 12% వరకు కార్మికుల వేతనాలు పెంచింది. గ్రామోద్యోగులు, ఉపాధ్యాయులు, ఎస్. టి. వో. ల వేతనాలనుకూడా పెంచింది.

ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ప్రసూతి చట్టాన్ని చేసింది. ఈ చట్టం ప్రకారం గర్భిణీస్త్రీలు ప్రసవానికి ముందూ వెనుకా 12 వారాలు వేతనంతో సెలవు పొందుతారు. ఈ సెలవు ఆరోజుల 7/12 వంతు వేతనం వంతున వారంలో 7 రోజులకు లెక్కగట్టి యిస్తారు. గర్భస్రావమయిన స్త్రీలకు ఇదే సెలవుకు 3 వారాల సెలవు యిస్తారు. జబ్బుచేస్తే 30 రోజులు వేతనమీద సెలవు యిచ్చి 10 రూపాయలు వైద్య సహాయంకింద యిస్తారు.

పాత చట్టంకూడా 36 రోజులు వేతనంతో సెలవుతో అనుకూల జరపడమే కాకుండా, డిస్మిస్ అయినవారు అప్పీలు చేసుకోవడానికి అవకాశం కల్పించి, తీర్పు ప్రకారం కాలనిచ్చిన డబ్బును భూమిపన్ను, బకాయిలుగా వాటు కార్మిక మంత్రికూడా పాల్గొని, కరువులు చేయడానికి ఏర్పాటుచేశారు

ఏ రాష్ట్రప్రభుత్వంగాని, కేంద్రంగాని చేయని పండుగ కలవుల చట్టాన్ని తీసుకు వచ్చి జీతంతో 7 రోజులు పండుగకలవులు అందరి కార్మికులకు యిచ్చారు.

ఫ్యాక్టరీ యాక్టునుండి తప్పించుకోవానికి బీడీలు, చుట్టల ఫ్యాక్టరీల యజమానులు చేసిన తప్పులను సమ్ము చేస్తూ బీడీలు, చుట్టలు ఎక్కడతయారు చేసినా లైసెన్సు పొందాలనే ఆర్డర్లు జారీచేశారు.

నిరుద్యోగం నుండి రక్షణ కల్పించి, పనివారి ఆదాయం పెంచడం కోసం కల్లుగీత పనివారికి, క్రాళ్ళు అల్లేపని వారికి, కోఆపరేటివ్ సంస్థలు యేర్పాటు చేశారు.

కార్మిక భాగస్వామ్యం

మేనేజిమెంటులో కార్మికులకు భాగస్వామ్యంఇచ్చే సూత్రాన్ని మందు ప్రభుత్వ పరిశ్రమలలో ప్రవేశపెట్టారు. ట్రేడ్ యూనియన్ కార్యకర్తలు పుట్టి యిచ్చారు. ఏ పరిశ్రమలోనైనా 15% కార్మికులు సభ్యులుగా వున్న సంఘాన్ని, ఒకటిన్న ఎక్కువ సంఘాలుంటే మెజారిటీ కార్మికులు సభ్యులుగావున్న సంఘాన్ని, ప్రభుత్వం గుర్తించేపద్ధతి యేర్పాటు చేశారు.

తొలగించబడ్డ కార్మికుల వివాదం కోర్టుకు వెళ్ళితే కార్మికునికి ఉచితంగా లేదా సహాయం, 6 మాసాలవరకు కనీం జీతం నిరుద్యోగ భృతి యేర్పాటు చేశారు.

పారిశ్రామిక వివాదాల పరిష్కారానికి ఒక బిల్లుతెచ్చి, యిండస్ట్రియల్ రిలేషన్స్ కమిటీలను, అన్నిటికీ సంబంధించిన సమస్యలపరిష్కారానికి యిండస్ట్రియల్ రిలేషన్స్ బోర్డును, చట్టరూపేణా అధికార సంస్థలుగాచేశారు. అవసరమైనప్పుడు లేబరు కమిషనర్‌తో కలిసి విచారణలు చేస్తున్నారు.

కార్మికశాఖ మంత్రిగారు పాల్గొని, పోలీసులూ యజమానులు తరఫున కార్మికులపై దాడిచేసే పద్ధతిని నిర్మూలించారు.

కేరళ తరుగు రాష్ట్ర ఆయిల్ చానాడిపాల ద్వారా సరసమైన ధరలకు విక్రయం చేస్తున్నారు.

ఇటువంటి కేరళ ప్రభుత్వాన్ని కడైదించడానికి చేస్తున్న కుట్రలను భారత కార్మికవర్గం తిప్పికొట్ట ప్రజాతీరం సహించదు. ఈ కార్మికవర్గ ప్రభుత్వాన్ని కాపాడడానికి ఆంధ్ర కార్మికవర్గం సాయశక్తులా కృషిచేయవలసిందిగా, విజ్ఞప్తి చేస్తున్నాను.

శంకర్ ఢిల్లీప్రయాణం

తిరువనంతపురం, జూలై 4

కేరళప్రభుత్వంపై తయారుచేసిన ఛార్జిషీటును రాష్ట్రపతికి సమర్పించేందుకు, కేరళ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ శంకర్ రేపు ఢిల్లీ వెళతారు.

కేరళ కాంగ్రెసు కార్యవర్గ సమావేశం జరిగినతరువాత శంకర్ పత్రికల వారితో మాట్లాడుతూ, ఛార్జిషీటు నేడు తయారైందన్నారు.

శ్రీ రాజాగో ఈ ఛార్జిషీటును కేరళ గవర్నరుకు అందజేస్తారు.

నిజస్వరూపంలో దలైలామా!
ముస్సోరిలో కీలుబొమ్మ పార్లమెంటు సమావేశం

ముస్సోరీ, జూలై 4

దలైలామా నేడిక్కడ "కమక్" (టిబెటన్ పార్లమెంట్) సభ్యుల ప్రత్యేక సమావేశానికి అధ్యక్షతవహించారు. గంటసేపు జరిగిన ఈ సమావేశంలో, జూన్ 80 వ తేదీ టిబెట్ పట్ల భారతదేశ వైఖరిపై భారత విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖ ప్రతినిధి చేసిన ప్రకటనగురించి చర్చించారు.

సమావేశానంతరం దలైలామా పి. టి. ఐ. విలేఖరితో మాట్లాడుతూ, తన ప్రభుత్వం ఈ ప్రకటనను ఇంకా పరిశీలిస్తున్నదని చెప్పారు. తలదాచుకొంటున్న తన ప్రభుత్వహోదా, దాని విధులనుగురించి తాను ఒక ప్రకటన చేయదలచానని దలైలామా తెలియజేశారు.

"నేను, నా మంత్రులు ఎక్కడ వున్నా, టిబెట్ ప్రజలు మమ్ములను టిబెట్ ప్రభుత్వంగా గుర్తిస్తారు" అని తాను లోగడ చెప్పినమాటలను పునరుద్ఘాటించారు. అది చరిత్రాత్మక సత్యమని చెప్పారు. పంచశీలమీద స్థానికంగా పలుకుబడి లేదన్నారు.

యాభైలక్షలమంది టిబెటన్లు ఆ నాటి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కోటి గొంతుల్లా పోరాటం కొనసాగిస్తున్నారని చెప్పారు. టిబెట్‌లో పోరాటం నిలుపుదల కావాలని తాను కోరుతున్నానన్నారు టిబెట్‌ను వదలి వచ్చేటప్పుడు పోరాటం జరపకూడదని తాను సలహా ఇచ్చినట్లు తెలియజేశారు.

మూడు డివిజన్లను కలిపి బృహత్తర టిబెట్‌ను తాను ఏర్పాటుచేయ గోరుతున్నానని చెప్పారు బృహత్తర టిబెట్ పరిధిలోనే నిర్ణయిస్తూ తాను త్వరలో ఒక పథకాన్ని వెలువరిస్తానన్నారు.

తన స్వతంత్రరాష్ట్రమైన అమ్డో వ్యవహారాలను ప్రస్తావించి, అక్కడ ప్రతి టిబెట్ పౌరునికీ, ఇరవైమంది చొప్పున చైనీయులు వచ్చి పాదుకొన్నారని, ఇది ఇతర రాష్ట్రాలలో కూడ కొనసాగుతున్నదని చెప్పారు.

టిబెట్ సమస్యను ఐక్యరాజ్యసమితి ప్రవేశపెట్టేవిషయమై తాను ఫార్మోజా లోని కొమింటాంగ్ పాలకవర్గంతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నానన్నమాట పూర్తిగా నిరాధారమని దలైలామా అన్నారు.

జంట నగరాలకు 10 వేల టన్నుల బియ్యం
ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో సరఫరాచేయడానికి ఏర్పాట్లు

హైదరాబాద్, జూలై 4

హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలలో ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో సుమారు 10 వేల టన్నుల బియ్యం విడుదలచేయడానికి ఆంధ్ర ప్రభుత్వం ఏర్పాట్లుచేస్తోంది. మిగులు జిల్లాలోని మిల్లు యజమానులు ఆ పదివేల టన్నులను యివ్వడానికి అంగీకరించారు.

నెల్లూరు, గుంటూరు, కృష్ణ ఉభయ గోదావరి జిల్లాలోని మిగులు ప్రాంతాలలో వర్తకులు, మిల్లుయజమానులు, పెద్ద రైతులనుండిలభ్యమయ్యే సన్నబియ్యాన్ని తీసుకొని తరుగు ప్రాంతాలకు సరఫరాచేయాలనీ అందుకు పౌరసరఫరాశాఖ డైరెక్టరును పంపాలని ఆంధ్రప్రభుత్వం నిశ్చయించింది. తరుగు ప్రాంతాలలో ధరలను తగ్గించే నిమిత్తం ఈ విధంగా చేయదలచినట్లు తెలుస్తోంది.

సన్నరకం బియ్యం ఇవ్వడానికి ఆంధ్ర మిల్లు యజమానులు అంగీకరించినట్లు తెలుస్తోంది.

మధ్య ఆసియాప్రాంతాలనుండి ఈ సన్నబియ్యంకోసం లేఖలు వచ్చాయనీ, ఆదేశాలలో ఈ బియ్యానికి టన్ను రు 1250 ధర పలుకుతూందని తెలుస్తోంది ఆంధ్రలో ఈ సన్నరకాలధర ప్రస్తుతం టన్ను రు 600/- ఉంది. టన్నుకు ఎగుమతి ఖర్చులకు రు 80/- పోయినా కేంద్ర ప్రభుత్వానికి ఈ ఎగుమతివలన మంచిలాభం రాగలదు.

50 వేల టన్నుల సన్నరకం బియ్యం
కేంద్రప్రభుత్వానికి 50 వేల టన్నుల

కేంద్రప్రభుత్వానికి 50 వేల టన్నుల సన్నరకం బియ్యం ఇవ్వడానికి ఆంధ్ర మిల్లు యజమానులు అంగీకరించినట్లు తెలుస్తోంది.

సరైనధర నిర్ణయించలేదని శ్రీ తిమ్మారెడ్డి

హైదరాబాద్, జూలై 4

ఆంధ్రలో ధాన్యసేకరణకు నిర్ణయించిన ధరలు, ముఖ్యంగా సన్నరకాల ధరలు న్యాయంగాఉన్నట్టుచెప్పలేనని ఆహారశాఖా మంత్రి శ్రీ పి తిమ్మారెడ్డిగారు నేడిక్కడ అన్నారు. ఇందుకు ఉదాహరణ నెల్లూరు బియ్యం ధరేనని అన్నారు.

ధాన్యసేకరణ ధరనిర్ణయించేముందు రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించడం మంచిదని శ్రీ తిమ్మారెడ్డి అన్నారు. సంజీవ రాష్ట్రానికి కూడా ఇటువంటి సమస్యే ఏర్పడినట్లు మంత్రి తెలియజేశారు. కనీసం యీ సంవత్సరమైనా కేంద్రప్రభుత్వం పరిస్థితులను నిర్ణయిస్తూందని తాను ఆశిస్తున్నట్లు తెలియ జేశారు.

ఈ ధరల నిర్ణయం ఎప్పుడు జరుగుతుందో తెలియదని అన్నారు.

ఆంధ్రలో ధాన్యంధరలు సెప్టెంబరు నెలలో నిర్ణయిస్తామని కేంద్ర ఆహార మంత్రి కైలాస్ చెప్పిన విషయం పై వ్యాఖ్యానిస్తూ శ్రీతిమ్మారెడ్డి పైవిధంగా అన్నారు. (వి. వి.)

భారత సరిహద్దుపై పాక్ కాల్పులు

కరీంగంజ్, జూలై 4

కరీంగంజ్‌కు 80 మైళ్ళ దూరంలో ఉన్న పథారియా కొండ ప్రాంతంలో పాకిస్తానీ సైనికులు కాల్పులు సాగించారు.

పాకిస్తాన్ దళాలు నిన్న కాల్పులు ప్రారంభించాయని అధికారులు చెప్పారు.

కరాచీలో వర్షాలు
12 మంది మరణం

కరాచి, జూలై 4

గత మూడురోజులుగా కురుస్తున్న వర్షాలకు కరాచీలో 12 మంది చనిపోయారు. తండ్రుండి గాయపడ్డారు.

గత 48 గంటల్లోనూ 7 అంగుళాల వర్షం కురిసింది. కరాచీకి ఈ వర్షం చాలఅసాధారణం. కరాచీలో సంవత్సరానికి సగటున 6 అంగుళాల వర్షం కురుస్తుంది.

పల్లపు ప్రాంతాల్లో, నీటి మునిగి అయిదుగురు చనిపోయారు. మూడిరి నీటి వరదకి ఒక మోటారుకారు కొట్టుకుపోయింది. ఆ కారులో ఒకరు చనిపోయారు.

భారతదేశంలోని గోవకేలకు భారతీయ పౌరసత్వం యివ్వాలని గోవన్ సేమల్ యూనియన్ అధ్యక్షుడు (బొంబాయి) ఒక పత్రికాగోష్ఠిలో అన్నారు.

తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వ కఠినచర్యలు

ఢాకా, జూలై 4

అవినీతి, దుర్వినియోగపరతలతోనే, తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వం వీడు వందల మంది పోలీసు ఉద్యోగులపైన కఠినశిక్షా చర్యలను తీసుకున్నది.

ఈ సంవత్సరంలో నియమించబడిన స్క్రీనింగుకమిటీ చేసిన సిఫారసులపై ప్రభుత్వం ఈ చర్యలను తీసుకున్నది.

24 మంది కానిస్టేబుల్స్‌డిస్మిస్ చేయబడ్డారు. 10 మంది సబ్‌ఇన్‌స్పెక్టర్లు, 18 మంది హెడ్ కానిస్టేబుల్స్ హోదాను తగ్గించారు. వివిధకారణాలకి సంబంధించి 122 మంది సబ్‌ఇన్‌స్పెక్టర్లు, 74 మంది అసిస్టెంటు సబ్-ఇన్‌స్పెక్టర్లు, ఒక హెడ్ కానిస్టేబుల్, 488 కానిస్టేబుల్స్‌నూ తొలగించారు.

బ్రిటిష్ సైనిక కేంద్రంగా సింగపూర్
ఎల్లప్పుడూ వుంటుందని మిలిటరీ కమాండర్ ప్రకటన

కాలాంగ్, జూలై 5

సింగపూర్ ఎప్పటికీ బ్రిటిష్ సైనిక కేంద్రంగానే వుంటుందని, సైనిక కేంద్రానికి కావాల్సిన సర్వసంగతులూ అక్కడ వున్నాయని తూర్పు ఆసియా పదాతిదళ సైన్యాధిపతి సర్ రిచర్డ్‌హాల్ ఇటీవల ఒక పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ తెలియజేశారు.

ఆయన ఇంకా తన్రింది విషయాన్ని వెల్లడించారు: గత రెండు సంవత్సరాలలోను సింగపూర్‌లోవున్న బ్రిటిష్ సైన్యం ఒక కోటి 85 లక్షల రూపాయలు ఖర్చుకాగల ఒక భవన నిర్మాణాన్ని తలపెట్టింది. సింగపూర్ నుంచి కేంద్రం కాగలన్న ఆలోచనే దీనికి పైన్యం ఈ నిర్మాణాన్ని తలపెట్టి వుండేదాడు.

"సింగపూర్ సైనిక కేంద్రంగా వుండడంవల్ల ఏరో మార్గంలేదు. రాకెట్లు అభివృద్ధి జరిగిన మాత్రాన సైనికస్థావరంగా సింగపూర్ ప్రాధాన్యం ఏమీ తగ్గలేదు సైనికస్థావరంగా వుండడానికి అవసరమైన సదుపాయాలన్నీ కల ప్రాంతం ప్రపంచంలో సింగపూర్‌లాంటిది ఏకాగ్రప్రాంతాలలో తప్ప ఎక్కడలేవు"

శ్రీజయప్రకాశ్ కార్యకలాపాలు పంచశీల సూత్రాలకు విరుద్ధం
టిబెట్ సమస్యపై శ్రీమతి రామేశ్వరి నెహ్రూ వివరణ
(విశాలాంధ్ర విలేఖరి)

హైదరాబాద్, జూలై 4

టిబెట్టు తిరుగుబాటుదారులను బలపరచడానికి ఆఫ్రికా - ఆసియా మూటమిని ఏర్పరచాలని శ్రీ జయప్రకాశ్ తలపెట్టడం విచారకరమని, ఆసియా - ఆఫ్రికా సౌహార్ద్ర సంఘాధ్యక్షురాలు శ్రీమతి రామేశ్వరి నెహ్రూ నేడిక్కడ అన్నారు.

ఇటువంటిమూటమిని ఏర్పరచడంలో మనదేశంలోని విశేష రాయబార కార్యాలయాలు పన్నుతున్నాయని శ్రీ జయప్రకాశ్ తిరగడం, బిరాబిరా ఈ పనుల్లో తీసుకువెళ్ళాలని యత్నించడంకూడా చాలా చెడ్డవిషయమని ఆమె అన్నారు ఇంకా ఇలాఅన్నారు: "టిబెట్టు వైపాలో ఒక అంతర్యుద్ధం వైపా అంతరంగిక విషయాలలో భారతదేశం జోక్యం చేసుకోవడం అనుచితమైన విషయం.

"వైపా, భారతదేశాలు పంచశీల సూత్రాలను రూపొందించాయి. ఆ దేశాల్లో ఒకటైన భారతదేశంలో శ్రీ జయప్రకాశ్, వైపాకు వ్యతిరేకంగా ఇటువంటి కార్యకలాపాలకు దిగటం తురంత శోచనీయం. అసలు ఈ విషయంలో కేరానికి యిస్తున్న వాగ్దానత్వం చాలా దురదృష్ట కరమైనది.

శ్రీమతి రామేశ్వరి నెహ్రూ యిలా అన్నారు:

"దలైలామా ఇటీవల పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, తాను, తన మంత్రులు ఎక్కడవుంటే అక్కడే ప్రభుత్వం ఉన్నట్లు తమ ప్రజలు భావిస్తారని అన్నారు. ఇది చాలా విచారకరమైన, దౌత్యధర్మాలకు విరుద్ధమైన విషయం. ఈ విధంగా అనడం కలవ తిరిగి లామాకు వెళ్లే అవకాశాలన్నీ దలైలామాకు వ్యర్థమైనాయి. అయినప్పటికీ దలైలామాను టిబెట్టు పిలవకపోతే మంచిదని నా ఊహ"

ఇరాక్ పరిస్థితుల గురించి మాట్లాడుతూ శ్రీమతి రామేశ్వరి ఇలా అన్నారు.

"ఇరాక్ ఆంతరంగిక సమస్యను ఈజిప్టు గౌరింతలు, కొండంతలు జేస్తోంది. ఇరాక్ ప్రభుత్వం కమ్యూనిస్టుప్రభుత్వం కాదు. అది అభివృద్ధికారక రణశీల ప్రభుత్వం. భారతం అనుసరించేది స్వతంత్ర విధానాలు. కాకపోతే విదేశీయతరహా కమ్యూనిస్టులకు ఇరాక్ ప్రభుత్వానికీ ఎట్టి తేడా లేదు. కృషుడైన భావ ఉపయోగించడం కలవ అనేక సమస్యలు పరిష్కారమవుతాయి. కొన్ని విషయాలను కెనడా రేడియో కాస్తవుంటే సంతతేస్తుంది.

కాన్పూర్ మిల్స్ కంపెనీ ప్రభుత్వస్వాధీనం

న్యూఢిల్లీ, జూలై 4

కాన్పూర్ అబ్రర్ వెస్ట్ మిల్స్ కంపెనీ లిమిటెడ్‌ను భారత ప్రభుత్వం స్వాధీన పరచుకొన్నది ప్రభుత్వం తరఫున మిల్స్ కంట్రోలర్ శ్రీ ఎస్. కె. చాందీ నియమించబడ్డారు. కంపెనీ డైరెక్టర్ల అధికారాలన్నీ ఆయనకే వుంటాయి.

అతి సమయంలో కొందరు ఇరాక్ ప్రభుత్వ నాయకులుకూడా తీవ్రమైన పదజాలాన్ని ప్రయోగిస్తున్నారు.

ఆఫ్రో ఆసియా స్వాతంత్ర్యపోరాటాన్ని బలపరచడానికి ఆసియా - ఆఫ్రికా సౌహార్దసంఘం తన శక్తికొద్దీ పని చేస్తుందని శ్రీమతి నెహ్రూ అన్నారు. ఆఫ్రో ఆసియా దేశాలు ఎందుకు గుర్తించలేదని అడిగిన ప్రశ్నకు దానికి కల దౌత్యసంబంధమైన తిక్కలు తెలియజేశారు.

ఆహారం, కృషికి ప్రజాశక్తి అవసరం కొందరైన జాతీయనమస్యల పరిష్కారానికి అన్ని పక్షాలతో కూడుకొన్న జాతీయ ప్రభుత్వం ఏర్పరిస్తే బాగుంటుందని అన్నారు.

విశాలాంధ్ర

సోమవారం 6-7-1955

వికారి నామ సంవత్సర
జ్యేష్ఠ బహుళ
అమావాస్య ఉ. 6-33
అరుద్ర ఉ. 7-9

పెద్ద పరిశ్రమలు

ఆధునిక యుగంలో మానవుని జీవనప్రమాణం, నాగరికత అభివృద్ధి చెందాలన్నా, విద్యా విజ్ఞానాలు వికసిల్లాలన్నా, జాతీయ సంపద పెంపొందాలన్నా, పారిశ్రామిక పురోగమనం అతిముఖ్యమైనది.

అటువంటి పరిశ్రమల విషయంలో, అసలు భారత దేశమే వెనుకబడివుందనుకుంటే, అందునా, ఆంధ్రదేశం మరింత వెనుకబడివుండటం శోచనీయం.

పెద్ద తరహా పరిశ్రమలను అభివృద్ధి పర్చాలనే అభిప్రాయంతో, సుమారు ఒక సంవత్సరక్రితం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పెద్దపెద్ద పారిశ్రామికుల సందర్శనీ చేర్చి ముఖ్యమంత్రి అధ్యక్షతను, ఒకస్థాయీ సంఘాన్ని ఏర్పరచింది.

వారు, మొన్న హైద్రాబాద్‌లో సమావేశమై 'ఆంధ్ర పారిశ్రామికాభివృద్ధిసంస్థ' నేర్పర్చే విషయంలో సాధ్యత చర్చలు జరిపి, పరిపూర్ణ పాలసీకై యీడు ఉపసంఘాన్ను నియమించారు. అందులో ఒకటి రసాయనిక పరిశ్రమలపైన, మరొకటి ఖనిజ-ఇంజనీరింగ్ పరిశ్రమలపైన, ఇంకొకటి వ్యవసాయానికి సంబంధించిన పరిశ్రమలపైన, మూడు మూసాల్లో, నివేదికలందజేయాలన్నారు ఆంధ్ర దేశంలోగల సాంకేతిక, ఆర్థిక భావశాస్త్రాలను గురించి డాక్టరు పి. యస్. లోకనాథన్ పర్యవేక్షణలోంద జరుగుతున్న సర్వేకూడా అప్పటికి పూర్తి కావచ్చునని, వీటన్నిటి ఆధారంతో మా 'పారిశ్రామికాభివృద్ధి సంస్థ' నిర్మాణం విషయంలో తుది నిర్ణయం తీసుకోవాలని అనుకున్నారు.

ఏయే పరిశ్రమలు స్థాపించడానికి వీలుంటుందో, అందుకుగల ఆర్థికాది వనరులేమిటో, వాటిని ఎలా సాధించాలి, విచారించి అమలు పర్చటం కోసం 'పారిశ్రామికాభివృద్ధి సంస్థ' అవసర మనటంలో సందేహం లేదు.

ఆంధ్ర ప్రదేశ్‌లో పెద్ద పరిశ్రమలకు కావలసిన వనరులు, అవకాశాలూ అపారంగావున్నా వాటిని స్థాపించే విషయంలో ఇప్పటికే చాల నిర్లక్ష్యం జరిగింది. అందువల్లనే వాటి రాష్ట్రాలైన మద్రాసు మైసూరు, మున్నగు వాటితో పోలిస్తే మన రాష్ట్రం పారిశ్రామికంగా చాల వెనుకబడివుంది. చివరకు కేంద్ర ప్రభుత్వం తల పెట్టిన పెద్ద ఫ్యాక్టరీల్లో సైతం. ఏ ఒక్కదానికీ మనం నోచుకోలేకపోయాం.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో బోధన్‌వద్ద స్యూస్ ప్రింటు ఫ్యాక్టరీ పెడతామని ఎంతో ఉవ్విళ్లూరించారు. ఆ అయిదేళ్లూ అటుకు కావస్తున్నా, ఇంతవరకు ఆలూ చూలూ కానరావడంలేదు. ఎక్కువుల ఫ్యాక్టరీ నెర్పర్చటం మంచిదని ఎందరో నిపుణులు చెప్పారు. అయినా కేంద్రం వినిపించుకోలేదు.

ఆంధ్రదేశంలో గల ఖనిజాలు, ముడిసరుకు చూస్తే, కాగితం - ఎక్కువుల ఫ్యాక్టరీలే కాదు; ఇంకెన్నో పరిశ్రమలు స్థాపించవచ్చు.

కావలసినంత బొగ్గు రాయి, ఏటా 2½ లక్షల టన్నులు మాంగనీసు, లక్షన్నర టన్నులు పెల్స్‌ఫర్, 30 వేల టన్నులు రాతినార, 15 వేల టన్నులు అభ్రకం, 10 వేల టన్నులు గ్రాఫైటు మున్నగునవి ఆంధ్ర దేశంలో దొరుకుతున్నా, ఇవన్నీ ముడిసరుకుగా ఇతర దేశాలకు, రాష్ట్రాలకూ పోతున్నవేగాని, వాటిని వినియోగించుకోగల పరిశ్రమలు మాత్రం ఇక్కడ ఏర్పడడంలేదు.

కాగా, వీటన్నిటిని వినియోగంలోకి తేగల పట్టుదల, నేర్పు, పెట్టుబడిమాత్రమే అవసరం. మొదటివి రెండూ వుంటే మూడోది కూడా అసాధ్యం కాదు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందు కనుగుణమైన పథకాలను, సంస్థలనూ రూపొందించి, రాష్ట్రంలోని సహజ సంపదను సద్వినియోగం చేయటానికి, అనతికాలంలోనే పారిశ్రామికాభ్యున్నతిని సాధించడానికి తగు చర్యలు తీసుకోవటం అవసరం.

ప్రభుత్వాన్ని దించాలంటే శాసనసభద్వారానే చేయాలి

కేరళ ప్రతిపక్షాల ఆందోళనపై శ్రీమతి రామేశ్వరి నెహ్రూ ఖండన

హైద్రాబాద్, జూలై 4

చట్టరీత్యా ఏర్పడిన కేరళ ప్రభుత్వాన్ని చట్ట విరుద్ధ పద్ధతుల ద్వారా కూలద్రోయడానికి అవకాశం యివ్వడం చాలా విపత్కరమైన విధానమని ఆఫ్రికా-ఆసియా సోదర సంఘ అధ్యక్షురాలు శ్రీమతి రామేశ్వరి నెహ్రూ నేడిక్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

కేరళ ప్రభుత్వాన్ని కూలదోయడానికి ప్రతిపక్షాలు ప్రారంభించిన ఉద్యమంపట్ల శ్రీమతి రామేశ్వరి విచారం వెలిబుచ్చారు. ఇంకా ఇలా అన్నారు:

"కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వం చాలా కొద్ది మెజారిటీతోనే అధికారంలోకి వచ్చిన విషయంనిజం. కాని ఆవేళ యితర రాష్ట్రాలలోకూడా కాంగ్రెస్ కొద్ది మెజారిటీతోనే అధికారంలోకి వచ్చింది.

చట్టరీత్యా ఏర్పడిన ప్రభుత్వాన్ని తొలగించాలంటే శాసనసభ ద్వారానే ఆరంభంగా చేయాలి. మరింకేవిధానం అవలంబించినప్పటికీ అది తప్పే అవుతుంది."

కేరళలో జరుగుతున్న సంఘటనల వలన భారతదేశ విదేశాంగవిధానంలో వచ్చిన మార్పు ఏమీలేదని శ్రీమతి రామేశ్వరి అన్నారు.

కొంకణా కోస్తాలో ప్లెబిసైట్ సర్వేక్షణల నిర్వహణ సభ్యుడు పూర్తిగా పరిశీలించే నిమిత్తం భారత ప్రభుత్వం ఒక అడ్‌హాక్ కమిటీని నియమించింది.

జూలై 15 న ప్రతిపక్షాల శాసన సభ్యుల సదస్సు

కేరళ కాంగ్రెసు నిర్ణయం

తిరువనంతపురం, జూలై 4

ప్రతిపక్ష పార్టీలకు చెందిన శాసన సభ్యుల, మ్యూనిసిపల్, పంచాయితీ సభ్యుల సదస్సు తిరువనంతపురంలో జూలై 15 న జరిపేందుకు కేరళ కాంగ్రెసు కార్యవర్గం నిర్ణయించింది.

పోలీసుల కాల్పులపై దర్యాప్తు జరపాలని, జూలై 15 న కేరళ గవర్నరుకు ఒక విజ్ఞాపన పత్రాన్ని సమర్పించేందుకు కాల్పులు జరిగిన ప్రదేశాల నుండి కాగడాల ఊరేగింపు ప్రదర్శన చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు.

రాష్ట్రంలో రాజకీయ పరిస్థితికి కార్యవర్గం తన తీవ్ర ఆందోళనను వెలిబుచ్చింది.

కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు తీర్మానంద్వారా, రాష్ట్రంలో మంటనే జనరల్ ఎన్నికలు జరపాలన్న నిబంధనపై ఉద్యమాన్ని ఏవిధంగా తీవ్రతరం చేయాలో కార్యవర్గం నిర్ణయాలు తీసుకున్నది.

కేరళ కాపువర్గానికి పి యస్ పి సభ్యులు రాజీనామా యివ్వాలని పి యస్ పి. కార్యవర్గం ఇచ్చిన ఆదేశంపై చర్చించి నిర్ణయం తీసుకునేందుకు పి యస్. పి. కార్యవర్గం రేపు ఆదివారం సమావేశమవుతుంది.

కేరళలో కమ్యూనిస్టు వ్యతిరేక ట్రేడ్ యూనియన్ సంఘాల నిర్ణయం

ఎర్నాకులం, జూలై 4

ప్రభుత్వంచే నిర్వహింపబడే కమిటీల్లో తమ సభ్యులను రాజీనామా యివ్వవలసిందని కోరేందుకు కమ్యూనిస్టు వ్యతిరేక ట్రేడ్ యూనియన్ సంస్థల ప్రతినిధుల సమావేశంలో నిర్ణయించారు.

కార్యాచరణ సమితి కార్యదర్శి, ఈ రాజీనామా పత్రాలను సేకరించి జూలై 11 న, లేదా అంతకు ముందుగానే ప్రభుత్వానికంద జేయడానికి నిర్ణయం జరిగింది.

తమ పోరాటాన్ని ఉధృతంచేయడానికి నిర్ణయించారు.

శ్రీమతి ఇందిరాగాంధికి కేరళ ప్రతిపక్షాలవారి టెలిగ్రాంలు

న్యూఢిల్లీ, జూలై 4

కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వం తీవ్రమైన చర్యలను ప్రారంభించిందనీ, అలెప్పీలో చేరుకొందిన కాయకులనే పోలీసులు లాఠీఛార్జీ చేశారని శ్రీమతి పద్మజాఠాకూర్, ఆరోపిస్తూ కాంగ్రెసు అధ్యక్షురాలికి ఒక టెలిగ్రాం పంపారు.

గూండాగిరిని అణచడానికి ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటున్నట్లు "హోంమంత్రి శ్రీ అచ్యుతమీనన్ ప్రకటనను కూడ ఆ టెలిగ్రాంలో పద్మజాఠాకూర్ ఉదహరించారు.

కేరళలో పోలీసుల నిర్బంధ విధానం తీవ్రంగా సాగుతుందని, కేరళ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి కాంగ్రెసు అధ్యక్షురాలికి ఒక టెలిగ్రాం పంపారు.

గాంధీ డామ్ నిర్మాణం పూర్తి

భోపాల్, జూలై 4

గాంధీ డామ్ నిర్మాణం మధ్యభారతదేశం పూర్తి అయింది. ఇది చంబల్‌లోయ ప్రాజెక్టులో ఒక ప్రధానమైన భాగం. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే 2 లక్షల 11 వేల ఎకరాల్లో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతుంది. మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో 14 లక్షల ఎకరాలు సాగులోకి వస్తాయి.

గాంధీ డామ్ నిర్మాణానికి తొమ్మిది కోట్ల రూపాయల ఖర్చు అయింది. దాని రిజర్వాయరు పైభాగం 65 చదరపు మైళ్ళు.

డామ్ పొడవులో అయిదు కోట్ల రూపాయల ఖర్చుతో పవర్ స్టేషన్ నిర్మిస్తున్నారు.

సమాజ వికాస కార్యక్రమం

తృతీయ ప్రణాళికలో 400 కోట్లు ఖర్చు పెడతారట

న్యూఢిల్లీ, జూలై 4

తృతీయ పంచవర్ష ప్రణాళికలో సమాజ వికాస కార్యక్రమం క్రింద సుమారు నాలుగువందలకోట్ల రూపాయలు ఖర్చు పెడతామని కేంద్ర సమాజ వికాస, సహకారమంత్రి శ్రీ ఎస్. కె. డే నేడిక్కడ పత్రికాగోష్ఠిలో వెల్లడించారు.

తృతీయ ప్రణాళిక మంగళవారం, దేశంలోని అయిదున్నర లక్షల గ్రామాలకు ఈ కార్యక్రమం కింద విస్తరించేస్తాయని చెప్పారు.

1952 అక్టోబరు 2 న తేదీన ఈ కార్యక్రమం ప్రారంభింపబడింది. ఈ సంవత్సరం మార్చి నెలాఖరుకు ప్రభుత్వం 125 కోట్ల, 53 లక్షల రూపాయలు ఖర్చుపెట్టింది. ప్రజలు 72 కోట్ల 76 లక్షల రూపాయలు ఖర్చు పెట్టారు. ద్వితీయ ప్రణాళిక ముగిసేసరికల సమాజ వికాస కార్యక్రమంకింద ఎనభై రెండు కోట్లు ఖర్చుపెట్టవలసి వుంటుందని శ్రీ డే అన్నారు.

సమాజ వికాస బాధ్యత పంచాయితీలకు, సహకార సంస్థలకు తదితర గ్రామీణసంస్థలకు అప్పగించేదిమన్యమైన ఈ నెలాఖరున మైసూరులో జరుగనున్న సమావేశంలో చర్చింపబడుతుందని అయన తెలియజేశారు. వ్యవసాయ ఉత్పత్తిని అధికం చేయాలంటే గ్రామీణ సంస్థలకు ఎక్కువ బాధ్యత ఇవ్వడం అవసరమని తన అభిప్రాయమన్నారు.

ఈ పద్ధతిలోను సమాజ వికాస కార్యక్రమంద్వారా సాధించిన విజయాలను సమీక్షిస్తూ దీని ఫలితంగా గ్రామాలలో జీవస్థాయి పెరిగిందని చెప్పారు.

సాంఘిక సంక్షేమ విస్తరణ ప్రాజెక్టులు

ప్రారంభించిన తర్వాత, మళ్లీ వాటి వంక చూడటంలేదు

న్యూఢిల్లీ, జూలై 4

సాంఘికసంక్షేమ విస్తరణప్రాజెక్టులు ప్రారంభించిన తర్వాత, అవి ఎలా అభివృద్ధి అవుతున్నాయో, కేంద్ర బోర్డు వారు తెలుసుకోవడంలేదని ప్లానింగ్ కమిషన్ విమర్శించింది.

"కేంద్ర సాంఘికసంక్షేమ బోర్డు వారు సంక్షేమ విస్తరణ ప్రాజెక్టులలో నిత్యయాలాని, కనీసం అప్పుడప్పుడు కాని సంబంధాలు పెట్టుకోవడంలేదు. బోర్డు అధ్యక్షురాలు కాని, లేదా మరొక సభ్యుడు కాని సంక్షేమ విస్తరణ ప్రాజెక్టును ప్రారంభించవచ్చు. లేక ఏదో ఒకరోజున కంటస్థాపన చేయవచ్చు. కాని ప్రాజెక్టులు ప్రారంభించిన తర్వాత, అవి ఎలా అభివృద్ధి అవుతున్నాయో కేంద్ర బోర్డు వారు తెలుసుకోవడంలేదు" అని ప్లానింగ్ కమిషన్ విమర్శించింది.

ప్రాజెక్టు సిబ్బంది చేస్తున్న కృషిపట్ల ప్రాజెక్టులని అన్ని గ్రామాలు లాభపడటంలేదు. అందువల్ల ప్రాజెక్టులోని గ్రామాల సంఖ్యను తగ్గించడం, ద్వారానూ, సిబ్బందిని, కేంద్రాలను పెంచడం ద్వారానూ అన్ని గ్రామాలకు సౌకర్యాలు సమానంగా లభించేట్లు చూడాలన్నారు. గ్రామీణ కార్యక్రమాల పాత్ర సౌకర్యం కలిగించే విధంగా, ఇంకా ఎక్కువ గ్రామాల్లో పాత్ర సేకరించుకోగలరని సూచించారు.

దబ్బు దుబారాకాకుండా వుండాలన్నా, సంక్షేమ కృషికి సమన్వయం లభ్యంకావాలన్నా, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలమధ్య సమన్వయం చాలా అవసరమన్నారు. అలాగే అధికార కార్యక్రమాల, ప్రభుత్వ సిబ్బందిమధ్యకూడ పరిపూర్ణ సమన్వయం అవసరమన్నారు.

పెద్దపరిశ్రమల స్థాయీ సలహా సంఘం

హైద్రాబాద్, జూలై 3

పెద్దపరిశ్రమల స్థాయీ సలహాసంఘ సమావేశం ముఖ్యమంత్రి అధ్యక్షతను నేడు సమావేశమైంది. పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ నిర్మాణం గురించి కొంత చర్చించారు. పూర్తి వివరాలు వచ్చిన తరువాత తిరిగి చర్చించడానికి నిర్ణయించారు.

రసాయనిక పరిశ్రమల గురించి ఒకటి, ఇంజనీరింగు పరిశ్రమలమీద ఆధారపడిన ఖనిజాల గురించి మరొకటి, వ్యవసాయ పరిశ్రమల గురించి ఇంకొకటి, మొత్తం మూడు ఉపసంఘాలను నియమించారు అయిదు నెలలలోగా ఈ ఉపసంఘాలు నివేదికలు తయారు చేయాలనీ నిర్ణయించారు. డాక్టర్ పి. ఎస్. లోకనాథన్ పర్యవేక్షణక్రింద జరుగుతున్న ఆర్థిక పరిశోధనలను ఇందుకు ఆధారం చేసుకోవాలని సూచించారు. (ని. వి.)

తుంగభద్ర ప్రాజెక్టు క్రింది 54 వ వంట కాలువకు మైసూరు మంత్రి శ్రీ చెన్న బసప్ప ప్రారంభోత్సవం చేశారు.

ఆంధ్రప్రభ వివాదం

హైద్రాబాద్‌లో కార్మిక నాయకుల చర్చలు

హైద్రాబాద్, జూలై 4

"ఆంధ్రప్రభ" వివాదంసందర్భంలో మెంటనే జోక్యం కలిగించుకొని సామరస్య పరిష్కారం కనుగొనవలసిందిగా ఆంధ్ర ముఖ్యమంత్రి పద్దతక రాయకారం కోర్కెలని నిన్న రాత్రి ఇక్కడ సమావేశమైన వివిధ ట్రేడ్ యూనియన్ సంస్థల నాయకులు నిర్ణయించారు.

ఆంధ్రప్రభ్ కర్మచారీ సంఘ నాయకులు శ్రీ సుబ్రహ్మణ్యం, శ్రీ ఎస్. బి. గిరి, శ్రీ కె. ఆర్. అబ్బయ్య, ఆంధ్ర ప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసుతరపున డా॥ రాజబహదూర్ గౌడ్, శ్రీ జడ్డం, శ్రీ పట్టాభిరామారావు, నిజాంషుగర్ పంచదార ఫ్యాక్టరీ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ ఇస్తీకడ్డీక్, జాతీయ రైల్వే కార్మిక సంఘ నాయకులు శ్రీ ఆర్. వాసుదేవరావు, శ్రీ పల్లిభాస్కరరావు మొదలైనవారు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

పరిస్థితులను పర్యాలోచన చేసి వ అభిప్రాయం విజయవాడలో పోరాటాన్ని తీవ్రతరం చేయడానికి నిరాకరించారు. కనీస కోర్కెలను కలిగివుండి కార్మికులకు, ప్రజలకు విజ్ఞప్తి చేయడానికి నిర్ణయించారు. పనివారు పరిష్కారానికి సుముఖమైన కనీస కోర్కెలను తెలియజేసి నప్పటికీ గత 70 రోజులుగా నీర్పడిన ప్రతిష్టంభన పరిష్కరించ బడేందుకు సమావేశంవారు తమ అందోళనను వ్యక్తం చేశారు. (ని. వి.)

బొంబాయి ముఖ్యమంత్రి రాజీనామాకు ఆందోళన

మహారాష్ట్ర సమితి ఆదేశం

బొంబాయి, జూలై 3

కాట్రి పరిహద్దు సమస్యలను యింకా పరిష్కరించలేక పోయినందు వలన, బొంబాయి ముఖ్యమంత్రి రాజీనామా యివ్వాలని కోరుతూ, రాష్ట్ర మునిసిపాలిటీల్లో, ముఖ్యంగా బొంబాయి, పూనా మునిసిపల్ కార్పొరేషన్లలో తీర్మానాలను ప్రజల పెట్టవలసిందిగా తన సభ్యుల కాలేశం చేయడం సంయుక్త మహారాష్ట్ర సమితి పార్లమెంటరీబోర్డు నిర్ణయించింది.

గత మూడురోజులుగా మహారాష్ట్ర సమితి పార్లమెంటరీ బోర్డు బొంబాయిలో సమావేశ మవుతూంది.

మైసూరు రాష్ట్రంలో ఉన్న కొన్ని ప్రాంతాలను బొంబాయి రాష్ట్రంలో కలపాలని జరగనున్న ఆందోళనకు పత్రాలు యివ్వడానికి 'సరిహద్దుదినంగా' జూలై 11వ తేదీన మహారాష్ట్రప్రాంత మంతా ప్రదర్శనలు, సభలు జరగవలసిందని నిర్ణయించింది.

ఆరోజున బెల్గాంలో కూడా సభలు ఇవ్వాలనికూడా నిర్ణయించారు ఈ సమావేశానికి శ్రీ ఎస్ ఏ. డాంగే అధ్యక్షత వహించారు.

జెక్‌లో భారత పార్లమెంటు ప్రతినిధివర్గం

జాతీయ శాసనసభాధ్యక్షుని స్వాగతం

ప్రేగ్, జూలై 4

నేడు చెకోస్లోవేకియాలో పర్యటిస్తున్న భారత పార్లమెంటు ప్రతినిధివర్గానికి, చెకోస్లోవేకియా జాతీయ శాసనసభాధ్యక్షుడు వైర్లింగర్ స్వాగత మిచ్చారు. భారత పార్లమెంటు ప్రతినిధివర్గంలో పాటుగా, అక్కడ భారత రాయబారిగావున్న శ్రీ విజయకృష్ణ ఆచార్య కూడ ఉన్నారు.

భారత, చెకోస్లోవేకియాలకు దీర్ఘకాలంనుండీ ఉన్న సంబంధాలను వైర్లింగర్ సంస్మరించారు. ఘనమైన సాంస్కృతి రూపంగా కళ, సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాట రూపంగా కూడ, భారతదేశం ఎల్లప్పుడూ చెకోస్లోవేకియా ప్రజలకు తన్నిహితంగానే ఉన్నదని ఆయన చెప్పారు.

భారత ప్రతినిధివర్గం రాకవలన, ఉభయదేశాలమధ్య సత్సంబంధాలు మరింత పెంపొందుతాయనీ, ఆర్థిక సాంస్కృతిక సహకారం పెంపొందుతుందనీ ఆయన చెప్పారు.

ఉభయ దేశాల ప్రతినిధులు రాజకీయార్థిక సాంస్కృతిక విషయాలను చర్చించారు.

క్రీడారంగం

వింబుల్డన్ టెన్నిస్: మిస్. బ్రూనోకు స్త్రీల ఛాంపియన్‌షిప్

లండన్, జూలై 4

వింబుల్డన్ టెన్నిస్ స్త్రీల సింగిల్స్ ఆటల్లో ఫైనల్స్‌లో మిస్ మేరీ బ్రూనో కెన్నెడీ ఛాంపియన్ షిప్పును సాధించింది. ఈమెకు 19 ఏండ్లు. ఈమె ప్రపంచ శ్రేష్ఠురాలు. ఈమె, అమెరికాకు చెందిన మిస్. డార్లీన్ హార్డ్‌ను సులభంగా ఓడించింది.

బరౌనీలో రష్యా నిపుణులు

నూనెశుద్ధి కర్మాగార స్థలాన్ని పరిశీలించేందుకు

పాట్నా, జూలై 5

ఉత్తర బీహార్‌లోని బరౌనీలో నెలకొల్పవలసిన నూనెశుద్ధి కర్మాగారానికి సంబంధించిన సాంకేతిక విషయాలను పరిశీలించేందుకు గాను శ్రీ సుఖోవ్ నాయకత్వాన తొమ్మిదిమంది సభ్యులతో కూడిన సోవియట్ నిపుణుల బృందం నేడక్కడకు వెళ్ళారు.

వారితోపాటు ఇండియన్ రిఫైనరీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె. యమ్. శ్రీనివాస్‌సింగ్, భారత ప్రభుత్వానికి చెందిన ఇతర సాంకేతిక నిపుణులూ వున్నారు.

కళ్ళద్దాల పరిశ్రమ

సాంకేతిక సమూనా రష్యా రాయబార కార్యాలయం సమర్పణ

న్యూఢిల్లీ, జూలై 4

సోవియట్ యూనియన్‌కు సమీపంలో అస్సాం రాష్ట్రంలోని డిబ్రూగఢ్‌లో నెలకొల్పవున్న కళ్ళద్దాల ఫ్యాక్టరీ సాంకేతిక సమూనాను సోవియట్ ఎగుమతి - దిగుమతి సంస్థ తరపున భారతదేశంలోని సోవియట్ రాయబార కార్యాలయం ద్యోగులు మొన్న గురువారంనాడు భారత ప్రభుత్వ పరిశ్రమలశాఖకు సమర్పించినట్లు తెలుస్తోంది.

భారత కళ్ళద్దాల పరిశ్రమకు అవసరమైన 210 టన్నుల అద్దాలను ఈ ఫ్యాక్టరీ ఉత్పత్తిచేస్తుంది.

భారతదేశ రక్షణ

శ్రీ కృష్ణమీనన్ ప్రసంగం

చక్రేశ్వర్ (పంజాబ్), జూలై 4

ఎట్టి పరిస్థితులు ఏర్పడినా భారతదేశం ఆత్మరక్షణకు సిద్ధంగా వుండవలసిందని కేంద్ర రక్షణశాఖామంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడిక్కడ మాజీ సైనికులనుద్దేశించి అన్నారు.

"మనుగడ్డ ఓర్పువహించి ఎవరూ పొరపాటు పడకూడదు. మేము యుద్ధం కాంక్షించడంలేదు. అయితే మనపైన యుద్ధాన్ని రుద్దితే అందుకు జవాబు చెప్పడానికి సిద్ధంగా వున్నాం. మా అంతటమేము ముందుగా చెయ్యబోము. కాని మనపైన చెయ్యబడుకొంటే, విరగబడతాం" అని శ్రీ మీనన్ అన్నారు.

భారత సాయుధదళాల బలంఎంతో చెప్పకుండా వుండటమే మంచిదని ఎవరైనా కలుగులు పడితే, అది వారి బలహీనతకు చిహ్నమని ఆయన చెప్పారు.

"మనదేశాన్ని కాపాడుకోవడానికి తగినంత గట్టి బలం కలదు మా సైన్యం. రెండ్నిదిళల సైన్య పూచక్రగల మన హద్దులను రక్షించుకోవడానికి పంజాబీయులే చాలు. సైన్యం వల్లనే మనదేశం రక్షింపబడుతుంది. మా ప్రజల కృషి నిశ్చయం వల్లనే అది రక్షింపబడుతున్నది" అని శ్రీ మీనన్ నొక్కారు.

భారత - పాక్ ఆర్థిక సంబంధాలు

పాక్ ఆర్థికమంత్రి వివరణ

కరాచీ, జూలై 4

భారతదేశానికి వెళ్లించబడిన అప్పును చెల్లించడానికి పాకిస్తాన్ బడ్జెట్‌లో సొమ్ము కేటాయించబడ లేదని, పాకిస్తాన్ ఆర్థికమంత్రి మోహమ్మద్ షోయబ్ నేడు పత్రికాగోష్ఠిలో చెప్పారు.

భారత దేశంనుండి పాకిస్తాన్ కు రావలసిన పెద్ద మొత్తాలుండగా, భారత దేశాని చెల్లించేందుకు కేటాయింపు అవసరంలేదని ఆయన అన్నారు.

భారత పత్రికా విలేఖరుల ప్రశ్నలకు సమాధానమిస్తూ, పాకిస్తాన్‌నుండి తనకు రావలసింది మూడు వందల కోట్లని భారతదేశం చెప్పడం తప్పని చెప్పారు.

భారతదేశం పాకిస్తాన్ కు ధన రూపంలో చెల్లించవలసింది 166 కోట్లు అని ఆయన చెప్పారు.

50 సంవత్సరాల్లో పాకిస్తాన్ తన అప్పును భారతదేశానికి చెల్లిస్తానన్న మాట నిజమే కాని, 1949 లో భారతదేశం రూపాయి విలువ తగ్గించినప్పుడు తమకు చెల్లించవలసిన వాయిదా మొత్తాన్ని చెల్లించకపోవడం వలన, తాను చెల్లించవలసింది అపేక్షా మని పోయిన్ చెప్పారు.

పాకిస్తాన్ విదేశ సహాయాన్ని గురించి పత్రిక ప్రశ్నలకు ఆయన సమాధానమిస్తూ, ఈ రోజుకలా 111 కోట్ల డాలర్లను తీసుకున్నదని చెప్పారు. అందులో ఎక్కువభాగం అమెరికా దేశంనుండి వచ్చిందన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో అమెరికా నుండి, 10 కోట్ల 10 లక్షల డాలర్లూ, తన్నుకు రూపంలో 9 కోట్లు, 50 లక్షల డాలర్లూ తీసుకున్నదని చెప్పారు. ఇది గాక, 28 కోట్ల, 80 లక్షల డాలర్లను ఆర్థిక సహాయంగా అమెరికా ఇచ్చిందన్నారు.

హెచ్. ఎస్. సి. పరీక్షా ఫలితాలు

హైద్రాబాద్, జూలై 4

1959 మార్చి - ఏప్రిల్ నెలల్లో జరిగిన హెచ్. ఎస్. సి. పరీక్షల్లో, ఆపివుంచబడిన ఎనుగు నంబర్ల ఫలితాలను సెకండరీ విద్యాబోర్డు కార్యదర్శి ప్రకటించారు.

ద్వితీయశ్రేణి: 12205 12206.

తృతీయశ్రేణి: 12204 211 212 213 215 225 226 229 231.

దిగువ నంబర్లుగల అభ్యర్థుల ఫలితాలు రద్దుచేయబడ్డాయి వీరు రెండోసారి పరీక్షకు హాజరు కావడానికి వీలులేదు.

12195 12196 12199 122002 12202 12221 12224 12233.

వ్యాయామఅధ్యాపకుల పరీక్షా ఫలితాలు

హైద్రాబాద్, జూలై 4

1959 ఏప్రిల్ విజయవాడలో జరిగిన వ్యాయామ అధ్యాపకుల పరీక్షలో దిగువ నంబర్లుగలవారు ఉత్తీర్ణులైనారు.

హయ్యర్ గ్రేడ్

ప్రథమశ్రేణి: లేదు.

ద్వితీయశ్రేణి: 18 30

తృతీయశ్రేణి: 14 15 నుండి 29 31 నుండి 59 61 62 72

లోయర్ గ్రేడ్

ప్రథమశ్రేణి: లేదు.

ద్వితీయశ్రేణి: 18 30

తృతీయశ్రేణి: 14 15 నుండి 29 31 నుండి 59 61 62 72

కొలంబో చొప్పదు సమ్మె పరిస్థితి

కొలంబో, జూలై 3

సింహళ రాజధాని కొలంబో నౌకాశ్రయంలో పదకొండు రోజులుగా సాగుతున్న సమ్మె నుండి విరమించుకోడానికి అయిదు కార్మిక సంఘాలు నిర్ణయించుకున్నాయి ప్రధాని బండారునాయకే కనిక విజ్ఞప్తి చేసినందుకు తాము ఇలా విరమించుకున్నామని ఆ కార్మికసంఘాలవారు తెలిపారు. కాని, మొత్తం కార్యకర్తలు సమ్మెను ఇంకా కొనసాగించడానికే నిశ్చయించారు. సంఘాల్లో (ట్రాట్స్కీయిస్టు) పార్టీ నాయకత్వంలోని వుంది. వేతనాలు పెంచాలన్న కార్మికుల డిమాండుకు ప్రభుత్వం అంగీకరించేవరకు సమ్మె సాగిస్తామని యూనియన్ నాయకులన్నారు.

కొలంబో రేవు సమ్మెలో చీలిక

కొలంబో, జూలై 4

కొలంబో రేవులో 12 రోజులుగా సాగుతున్న సమ్మె నేడు పాక్షికంగా విరమించబడింది.

సమ్మె విరమించిన కార్మికులు, ప్రధాని బండారునాయకే చేసిన ప్రతిపాదనలను ఆమోదించారు.

ట్రాట్స్కీస్టుపార్టీకి ఆధ్యక్షత్వంలోవున్న యూనియనేతరులు, సమ్మెను కొనసాగించడానికే నిర్ణయించారు

కేంద్రప్రభుత్వం సాయుధ పోలీసుల్ని అట్టిపెట్టింది

అజ్ఞాతంలో ఉన్న వారిని పట్టియిస్తే బహుమతియట!

తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వ ప్రకటన

ఢాకా, జూలై 4

తూర్పు పాకిస్తాన్ కాపువర్గానికి చెందిన సభ్యులు ఐదుగురితోనూ, 29 మంది పాకిస్తాన్ ప్రభుత్వానికి దొరకడంలేదనీ, వారిని పట్టి ఇచ్చినవారికి వందమంది అయిదు వందల రూపాయలబహుమతి ఇస్తామని తూర్పు పాకిస్తాన్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ప్రకటించారు.

ఈ 29 మందినీ పారిపోయినవారిగా జమకడ్తూ ఆయన ప్రకటన చేశారు.

తూర్పు పాకిస్తాన్ ప్రజారక్షణ ఆర్డినెన్సుక్రింద, ఈ 29 మందినీ డిటెన్యూలుగా అరెస్టు చేయాల్సిందని తాకడ ప్రభుత్వం పై ప్రకటన చేసింది. అప్పటినుండీ వారంతా అజ్ఞాతంగా ఉంటున్నారు. ఆ కాపువర్గ సభ్యుల్లో 4 గురు అవామీ పార్టీకి చెందినవారు ఒకరు స్వతంత్రుడు. మిగిలినవారు మైనారిటీ జాతులకు చెందినవారు.

ఇచ్చిందన్నారు.

ఈ సంవత్సరంలో అమెరికా సహాయం ఇంకా తగ్గకుండా, ఎక్కువగానే ఉంటుందని పాకిస్తాన్ ఆర్థిక మంత్రి చెప్పారు.

ప్రధాని నెహ్రూ, ఆస్ట్రేలియన్ ప్రధాని రాబర్ట్ మెంజీస్ ప్రపంచ రాజకీయాలను గురించి సంభాషణలు సాగించారు.

కత్తిరింపులు

కేరళ ప్రభుత్వంజోలికి పోయేకన్నా రాజ్యాంగాన్నే రద్దుచేయటం మంచిది

కాబుండ్రికుంచి వెలువడే "ప్రేరుసమాజ" పత్రిక జూలై ఒకటో తేదీ సంచికలో ఇలా సంపాదకీయం వ్రాసింది.

"అసహకారం, అరాజకం, అలజడులు, కాపలోల్లంఘనం, హింసాత్మకం, కాల్పులు - ఇవి కేరళ సంబంధించి వస్తున్న వార్తలు. ఇదివరలోకూడ దేశంలో ఎప్పటప్పుడైనా (స్వాతంత్ర్యం వచ్చిన పిదప) పైకూటలలో కూడిన వార్తలు వచ్చినప్పుడు సులభంగా కమ్యూనిస్టుల మీద పై వార్తలతో దాడింపబడుతూవుండేది. కాని, నేడు కేరళలో ఈ ఉద్యమాలు - అరాజకాలు జరుగుతున్నవారు ఆ హింసా విధానాన్ని అనుసరించిన ప్రజాస్వామిక పక్షాలు. ఈనాడు కేరళ ప్రభుత్వంపై ప్రతిపక్షాలవారిచే తీవ్ర అభిప్రాయాలు, అభియోగాల్లో క్రొత్తే ఏమీ లేదు కాంగ్రెసు పరిపాలన సాగుతున్న రాష్ట్రాల్లో సూచాయిగానైనా ప్రతిపక్షా

కర్నూలు ప్రభుత్వ ప్రెస్‌కార్మిక మహాసభ

సహకారస్టోర్సు స్థాపించుమని అధికారులకు విజ్ఞప్తి

కర్నూలు, జూలై 1

ఆంధ్ర ప్రభుత్వ ప్రెస్ ఎంప్లాయీస్ యూనియన్ కార్మిక మహాసభ జూన్ 28 వ తేదీ కర్నూలులో శ్రీ నీలం రామచంద్రయ్యగారి అధ్యక్షతన జరిగింది.

ఈ క్రింది తీర్మానములు చేశారు.

"ఆంధ్ర గవర్నమెంటు ప్రెస్ (కర్నూలు) అసిస్టెంటు డైరెక్టరుగారి యూనియన్‌లో కిస్టపడి పనిచేయుచున్న సభ్యులను చీటికి మాటికి బెదరించుచూ, వ్యక్తిగతంగా కక్షలు సాధించడానికి ప్రయత్నము చేస్తున్నారు. వర్కర్సువైపు యే శాస్త్రీయమైన దొరికిన కృతి రిపోర్టులు యిచ్చకుండా సూపర్‌వైజింగ్ స్టాఫ్‌ను పెంచుతూవచ్చారు. అసిస్టెంటు డైరెక్టరుగారి యీ నిరంకుశ చర్యలను తీవ్రముగా ఖండిస్తున్నాము."

ప్రెస్ ప్రారంభించినప్పుడు కొంతమంది అజ్ఞానము, నైపుణ్యము గల కార్మికులను అధికారులు ప్రభుత్వ అవసరనిమిత్తం అపాయింటు చేశారు. వారు ప్రెస్ అభివృద్ధికి అనేకవిధాల కష్టపడి పని చేయుచున్నారు కాని వారికి తమకున్న ఎక్కువ అనే సెలవులో సామాన్యంగా కార్మికులకివున్న సౌకర్యములుగాని, యింక్రిమెంటులు లీవులు, ప్రొబేషన్ డిక్లేర్లుగాని లేవు. పెంటనే పై అధికారులు వారి న్యాయమైన కోర్కెలను తీర్చవలెను.

కార్మికులను పెంటనే కర్మసేంటులు చేయవలెను.

కో-ఆపరేటివ్ స్టోర్సు డిపార్టుమెంటు కట్టిన యింకరుకు స్టోరు స్థాపించి సంఘము చింతిస్తూ పెంటనే స్థాపించవలసినదిగా అధికారులకు తెలిపారు.

ఈ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు: అధ్యక్షులు: శ్రీ టి. బాలయ్య, ఉపాధ్యక్షులు శ్రీయుతులు వెంకటేశ్వరరావు, ప్రకాశం, రామయ్య గారు, సాధారణ కార్యదర్శి శ్రీ రామస్వామి, సహాయ కార్యదర్శులు: శ్రీ టి. సామియేలు, శ్రీ భాస్కర్, కోశాధికారి: శ్రీ జ. నాగిరెడ్డి, మరి 19 మంది సభ్యులు.

శ్రీ కళా వెంకట్రావు, శ్రీ కస్తూరి శ్రీనివాస్ ('హిందూ' సంపాదకులు) గార్లకు తోడ్పాటు అర్పించారు.

గుణదల

విజయవాడ తాలూకా గుణదల గ్రామంలో జూన్ 30 వ తేదీ యువజన సంఘ సర్వసభ్య సమావేశం జరిగింది. 30 మంది సభ్యులు హాజరైనారు. శ్రీ పెట్టె అంజారావుగారు అధ్యక్షులుగా, శ్రీ యం.వి.పి అప్పారావుగారు కార్యదర్శిగా, శ్రీ తోలేటి వెంకటరామారావు కోశాధికారిగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. అనంతరం గ్రామంలో రాత్రి పాఠశాలలు నడపాలని నిర్ణయించారు. కేరళలో ప్రతిక్షణాలు పాటిస్తున్న ప్రత్యక్ష చర్యలను నిందిస్తూ తీర్మానించారు.

రేడియో

మంగళవారం, జూలై 7

విజయవాడ

ఉదయం: 6-30 సుప్రభాతము, ప్రసారణశేషము; 6-55 వాద్యసంగీతం; 6-40 భక్తిరంజని; 7-0 తె. వార్తలు; 7-15 అల్లంరాజు సోమేశ్వరరావు; 7-45 సంగీత శ్రవణ; 8-0 అం. వార్తలు; 8-15 హిం. వార్తలు; మధ్యాహ్నం: 12-30 కార్మికులకు (హైద్రాబాద్ ఎ నుండి రిలే); 1-0 శృంగారం శేషవాద్యాలు: వీణ; 2-30 లలితసంగీతం [స్టూ. రి.]; 1-50 తె. వార్తలు; 3-30 క్రోలలకోసం పాటలు [గ్రా. రి]; 3-45 ఉన్నత పాఠశాలకు (హైద్రాబాద్ ఎ నుండి రిలే); సాయంత్రం: 5-0 స్థానిక ప్రసారములు; 6-5 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థులకు; 7-0 తె. వార్తలు; 7-15 గ్రామస్థులకు; 7-30 సాహిత్యపఠనము; 7-45 పిల్లల పాటలు [స్టూ. రి.], 8-0 శృంగారం శేషవాద్యాలు: వీణ; 8-30 కిల్లలకు – క్రోలలు కోసిన పాటలు [గ్రా. రి.]; 9-0 అం. వార్తలు; 9-15 పసుపులేటి రంగాజన్మదినాలు: నిలయవిద్వాంసుడు [స్టూ. రి.], 9-30 ఆకాశవాణి వాద్యబృందం; 10-0 అల్లంరాజు సోమేశ్వరరావు; 10-30 సమాప్తి.

హైద్రాబాద్ - బి

ఉదయము: 6-30 సుప్రభాత్ [గ్రా. రి.]; మధ్యాహ్నం: 12-30 విజయవాడరిలే; 2-10 మారెళ్ళ శేషరావు: కయోలిన్; 3-45 విజయవాడరిలే; సాయంత్రము: 6-0 స్థానికప్రసారములు; 6-15 గ్రామస్థులకు; 7-0 తె. వార్తలు; 7-15 గ్రామస్థులకు; 7-30 విజయవాడ కథలు; 7-45 వాద్యగోష్ఠి [స్టూ. రి.]; 8-0 క్రోలలకోసం పాటలు [గ్రా. రి.]; 9-15 శాస్త్రీయ సంగీతం [గ్రా. రి.]; 9-30 టి. బృందం, టి. ముక్త [స్టూ. రి.]; 10-30 సమాప్తి.

విద్యుచ్ఛక్తి సరఫరాలో ప్రభుత్వ పక్షపాత వైఖరి

నూజివీడు తాలూకా రైతుసంఘం నిరసన

నూజివీడు, జూలై 1

నూజివీడు తాలూకాకు విద్యుచ్ఛక్తి సరఫరాచేసే విషయంలో మూడా రాజకీయులకు ప్రాధాన్యం ఇవ్వడాన్ని ఖండిస్తూ జూన్ 21 వ తేదీ తాలూకా రైతుసంఘ కార్యకర్తల విస్తృత సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశానికి శ్రీ చలసాని జగన్నాథరావుగారు అధ్యక్షత వహించారు.

ఈ తాలూకాలో పురాతన పద్ధతులలోనే వ్యవసాయం చేయడంవల్ల వ్యవసాయ ఖర్చులు పెరిగిపోయి రైతాంగానికి నష్టం జరుగుతోందని, తాలూకా కేంద్రంలో గత 20 సంవత్సరాల నుండి ఇప్పటికి 10, 15 గ్రామాలకు మించి వ్యవసాయోత్పత్తికి విద్యుచ్ఛక్తి సప్లయి చేయలేదని తీర్మానంలో పేర్కొన్నారు.

ఆ తీర్మానంలో ఇంకా ఇలా వుంది:

ఒక సెంటరులోని గ్రామాల నన్నిటిని కలిపి ఒక గ్రూపుగా నిర్ణయించి విద్యుచ్ఛక్తిని సరఫరా చేయడంవల్ల ప్రభుత్వానికి, రైతాంగానికికూడా ఖర్చులు కలసి వస్తాయి కాని ప్రభుత్వ విధానం అందుకు విరుద్ధంగా వుంది. విద్యుచ్ఛక్తి విషయంలోకూడా మూడా రాజకీయులకు ప్రాధాన్యతనిచ్చి మంగళా రైతులకు నష్టం కలిగించింది.

ఉదాహరణకు జంగంగూడెం అనే గోపురం గ్రామానికి విద్యుచ్ఛక్తిని సరఫరా 10 సంవత్సరాలనుండి విద్యుచ్ఛక్తి కొరకు ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ పాలుగ్రామం మధ్యలో పున్నప్పటికి దాన్ని వదలివేశారు. అలాగే ఈలైనకు దాపులో వేస్తున్న పెద్దగ్రామాలైన ముసునూరు, చింతలపల్లి గ్రామాలను కూడా వదలివేశారు. ఇందుకు ప్రధాన కారణము మూడా రాజకీయులకు ప్రాధాన్యతనిచ్చి మంగళా రైతులకు నష్టం కలిగించింది.

అందువల్ల వ్యవసాయ విధానంలో కూడా రాజకీయులను ప్రవేశపెట్టడాన్ని గర్హిస్తూ తాలూకాలోని మిగతా గ్రామాలకు వెంటనే విద్యుచ్ఛక్తి సప్లయి చేయడానికి అవసరమైన పథకాన్ని తయారుచేసి నిర్మాణానికి పూనుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము."

ఎరువుల దొంగవ్యాపారాన్ని అరికట్టి చిరిగిన గోనాంగానికి ఎరువుల సప్లయి జేయాలని కోరుతూ వేరొక తీర్మానం చేశారు.

చీరాల మున్సిపల్ ఎన్నికలు

ముగ్గురు కమ్యూనిస్టు అభ్యర్థుల గెలుపు

చీరాల, జూలై 1

గుంటూరుజిల్లా చీరాల మునిసిపల్ ఎన్నికల్లో కమ్యూనిస్టుపార్టీ తొలి పాతికగా ప్రవేశించి 7 సీట్లను పోటీచేసి 3 సీట్లను గెలిచింది. శ్రీయుతులు తోర్లపాటి భూమణం, కోండ్రు కొండయ్య, దక్కుమర్ల లూథర్ (పట్టణ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి) గార్లు గెలుపొందినారు.

కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శితో పోటీ చేసిన 4 గురూ ముగ్గురికి డిపాజిట్లు పోయినవి. 21 వ వార్డునుండి కమ్యూనిస్టుపార్టీతో కలసి పౌరసమితి నేతృత్వం చేసిన శ్రీ కోట రామలింగారావు అత్యధిక ఓట్ల తేడాతో ప్రత్యర్థిని ఓడించారు.

కలుకోట పంచాయితీ ఎన్నికలు

ఖమ్మం, జూలై 1

ఖమ్మంజిల్లా మధిర తాలూకా కలుకోట కాంగ్రెసుకు చాలా బలమైనది. 1952 లోగాని, 57 లోగాని జనరల్ ఎన్నికల ప్రచారానికి వెళ్ళితే యీ గ్రామములో కనీసం ప్రచారం చేసుకొనే అవకాశం కలుగకపోయేటంతగా కాంగ్రెసు పాలుపోయినదని చెప్పుకొనేటంతగా కాంగ్రెసు పాలుపోయి పోయిన గ్రామములో పంచాయితీ ఎన్నికలు జరిగినవి. 8 సీట్లుయున్నవి. కమ్యూనిస్టులు ముగ్గురు, కమ్యూనిస్టు పార్టీ సహాయంతో వెళ్లినవారు ఒకరు, మొత్తం కమ్యూనిస్టుపార్టీకి 4 సీట్లు, కాంగ్రెసుకు నాలుగు సీట్లు వచ్చినవి.

జూన్ 28 వ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు ఎన్నికలు జరిగాయి. అధ్యక్షుడు స్థానానికి లాటరీ జరిగింది. ఈ లాటరీలో కమ్యూనిస్టుపార్టీ బలపరచిన అభ్యర్థి శ్రీ పసువెల రాంగోపాల్ రావుగారు గెలుపొందినారు.

కమ్యూనిస్టుసభ్యుడు శ్రీ బోడిపుడి శేషయ్యగారు ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

ఆయుర్వేద వైద్యుల రిజిస్ట్రేషన్

త్వరగా ప్రారంభించాలని వినతి

ప్రొద్దుటూరు, జూలై 60

కడపజిల్లా ప్రొద్దుటూరు కమలాపురం తాలూకాల ఆయుర్వేదవైద్యుల సమావేశం యిక్కడ వైద్యశ్రీ కె. లక్ష్మీనారాయణగారి అధ్యక్షతన జరిగింది. జిల్లా ఆయుర్వేద మండలి ప్రధాన కార్యదర్శి శ్రీ ఆదిశేషప్పగారు సభను ప్రారంభిస్తూ గత ఫిబ్రవరి నెలలో జరిగిన కడపజిల్లా వైద్యులకు సభల నాటినుండి జరిగిన కార్యక్రమమును వివరించారు. కడపలో శ్రీగాయత్రి వైద్య శిక్షణ కేంద్రము అక్టోబరు మొదటివారంలో ప్రారంభింపబడుతున్నదని కెల్లడించారు.

వైద్యుల రిజిస్ట్రేషన్ త్వరలో ప్రారంభింపజేయవలసిందని ప్రభుత్వమును కోరుతూ సభ కార్యక్రమ తీర్మానం చేశారు.

విశాఖజిల్లా రైతు కార్యకర్తల సమావేశం

అనకాపల్లి, జూలై 1

విశాఖజిల్లా రైతుకార్యకర్తల సమావేశము శ్రీ కె. గోవిందరావుగారి అధ్యక్షతను యిటీకల అనకాపల్లిలో జరిగింది. నర్సీపట్నం, అనకాపల్లి, యలమంచిలి తాలూకాలనుండి కార్యకర్తలు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ రైతుసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వై. వి. కృష్ణారావుగారుకూడా హాజరై ఉద్యమం అభివృద్ధికి తగు సూచనలిచ్చారు.

జూలై నెలాఖరులోగా తాలూకా రైతు కార్యకర్తల సమావేశములు పూర్తిచేయాలనీ, సభ్యత్వం పెంచి పన్నే సమస్యలకు జిల్లారైతు మహాసభ జరపాలని నిర్ణయించారు.

విశాఖ జిల్లాలో గాదిగుమ్మి ప్రాంతాన్ని వెంటనే నిర్మించాలనీ, ఇతర పలు జరగవెబ్బకు గురియైన ప్రాంతాలలో తక్కువ కరణములు విరివిగా నుండుట చేయాలనీ, అనకాపల్లి తాలూకాలో పెరక ప్రాంతాలలో 'తీసువాకాస్తి'కి గూడా రెమిషన్ యివ్వాలనీ, కేరళ ప్రతిపక్షాల చట్టవిరుద్ధమైన ఆందోళనను విమర్శిస్తూ తీర్మానాలు చేశారు.

ప్రజలు నిరసించవలసిన కర్తవ్యాన్ని వివరించారు.

కేరళ మంత్రివర్గం బొంబాయి అనే నినాదంతో సభ ముగిసింది.

సమానమైన పనికి సమాన కూలి

యివ్వాలని కావలితాలూకా వ్యవసాయ కార్మికమహాసభ తీర్మానం

బోడసుడిపాడు, జూలై 1

"సమానమైన పనికి సమాన కూలిని యివ్వాలని, అందులో స్త్రీ, పురుష వివక్షను మానడం తగినదాని" నెల్లూరు జిల్లా కావలితాలూకా వ్యవసాయ కార్మిక ప్రథమ మహాసభ తీర్మానించింది.

ఈ మహాసభ జూన్ నెల 26, 27 తేదీలలో శ్రీ పాటూరు రామయ్యగారి అధ్యక్షతను జరిగింది. మహాసభకు ప్రతినిధులు, పరిశీలక ప్రతినిధులు మొత్తం 57 మంది హాజరైనారు. ముగ్గురు స్త్రీ ప్రతినిధులు పాల్గొన్నారు. జిల్లా రైతుసంఘ ఉపాధ్యక్షులు శ్రీ గొట్టిపాటి వర్నపనాయుడు, తాలూకా రైతుసంఘ అగ్రనాయకులు శ్రీ జూడూ వెంచయ్య, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ ప్రధానకార్యదర్శి శ్రీ తుమ్మల గోవిందయ్యగారు, కొమర్తి సభ్యులు శ్రీ స్వర్ణ వేణయ్య (జిల్లా వ్యవసాయ కార్మిక సంఘాధ్యక్షులు), కార్యదర్శి శ్రీ పేరు కాశేషుగార్లు మూడా సమావేశంలో పాల్గొన్నారు.

తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ అగ్రనాయకుడు శ్రీ పేరు ఖాసింగారు 1959 జనవరినుండి మహాసభ జాతీయ సంఘం పాటించిన కృషి, నిర్మాణవిధేయతను ప్రశంసించారు. తదుపరి ప్రతినిధులు తమ తమ ప్రాంతాలలోని పరిస్థితులను గురించి తెలియజేశారు. నివేదికను ఏకగ్రీవంగా అంగీకరించారు.

పిమ్మట ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ తుమ్మలపల్లి గోవిందయ్యగారు సంఘ నిర్మాణముగూర్చి, కూలిరేటు సమస్యలపై విపులముగా మాట్లాడారు. జిల్లా వ్యవసాయ కార్మికసంఘ అధ్యక్షులు శ్రీ స్వర్ణ వేణయ్య (యం.యల్.ఏ.) ప్రభుత్వ చట్టాలు, యిండ్ల స్థలాలు గురించిన, ప్రభుత్వ పథకంగూర్చి వివరించారు. తర్వాతి ఈ క్రింది కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అధ్యక్షులు: శ్రీ పాటూరు రామయ్య, కార్యదర్శి: శ్రీ పేరు ఖాసిం, 8 మంది కార్యవర్గ సభ్యులు, మరి నలుగురిని కోఆప్ట్ చేసుకొనేందుకు కార్యవర్గానికి అధికారం మిచ్చారు. ఈ క్రింది తీర్మానములు ప్రవేశపెట్టారు.

సాధారణమైన రోలిక పనులకు కోయుకు 1-8-0 కూలిరేటులకు తక్కువ లేకుండా సమానమైనపనికి స్త్రీ పురుషులకు సమానంగా ఏర్పరచాలి. పనిలేనిదినాలు నూర్చిన్నూ, పొరపని తదితర ఇతరమైన పనులకు యింతకు న్నా హెచ్చురేట్లు నిర్ణయించాలి. పాలేర్లకు కనీసం సంవత్సరం మొత్తంపై 2½ పుట్లు ముట్టేటట్లు జీతం నిర్ణయించాలి. పండుటాకులలో కట్టుకొని సంవత్సరమునకు 80 రోజులు కూలీలను నిర్ణయించాలి. పనిలేనిరోజులలో వ్యవసాయ కార్మికులకు నిరుద్యోగభృతి కల్పించాలి.

మంచినీటి బావులు తవ్వించి తీర్మానం చేశారు:

"తాలూకాలో అనేక గ్రామములలో మంచినీటి బావులేక వ్యవసాయ కార్మికులు యిక్కట్టులకు లోనవుతున్నారు. అట్టి పరిస్థితులు జరుగకుండా చూడాలని జిల్లాలు సంపుకున్న గ్రామములలో బావులు తవ్వించి బావులు త్రవ్వించుటకు ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవాలని ప్రభుత్వమును కోరుతున్నాము.

వారాధ్యం డిపోలు పెట్టించాలనీ, ఇండ్లస్థలాల అర్జీలను త్వరగా పరిష్కరించి యిందుకొరకు యింకా ఎక్కువ సమ్మతిని మంజూరు చేయాలనీ, కావలి – కనుపూరు కాల్వను నిర్మించాలనీ, రు 3600 లు నికరాదాయంగా భూసంస్కరణలను అమలుజరపాలనీ, కందుకూరుతాలూకా చినపవని గ్రామ హరిజనులకు పోరంబోకులపై పట్టాలు యివ్వాలనీ తీర్మానాలు చేశారు.

ఆ రాత్రి పాలకొల్లు బాలికలపై బుర్రకథ చెప్పబడింది.

'ఆహార ధాన్యాల ధరలను అరికట్టాలి'

తెనాలి, జూలై 1

"నిత్యం ధరలు అట్టోబరు, నవంబరు నెలల్లో పుంజుకలసిన ధరలకంటె నేడే అధికంగా వున్నాయి. ఈ ధరలను అరికట్టవలసిన బాధ్యత తక్షణ కాలట్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ పూర్తుంటే మధ్యతరగతి ప్రజానీకపు జీవితం దుర్భరం కాగలదు" అని గుంటూరుజిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మాజీ కార్యదర్శి, శాస్త్రి అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు అయిన శ్రీ కె. రోశయ్యగారు హెచ్చరిస్తున్నారు.

ఈధరలను అరికట్టడానికిగాను ఏకోన్ముఖ పద్ధతులలో చాలా దుకాణాలు తెరచినంత మాత్రంతో చాలదు. రాష్ట్రానికి ప్రాంతాలకు నిత్యం పోరుపన్న వందలాదిధాన్యం బస్తాలను బంగు చేయాలని శ్రీ రోశయ్యగారు కోరారు.

విశాఖపట్నంలో క్రొత్త టెలిఫోన్ ఎక్స్ఛేంజి

ముఖ్యమంత్రిశ్రీసంజీవరెడ్డిగారిచేప్రారంభం: ఆంధ్రప్రదేశ్‌ను నిర్లక్ష్యం చేసినందురుచింత

విశాఖపట్నం, జూలై 1

విశాఖపట్నంలో క్రొత్త టెలిఫోను ఎక్స్ఛేంజికి నేడు ప్రారంభోత్సవం చేస్తూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ఆంధ్రప్రదేశ్ అంతటికీ త్వరలో ఒక పోస్టల్ సర్కిల్ యేర్పాటు అయ్యేట్లుగానే, యిప్పుడున్న మూడు రైల్వే జోన్లకు బదులు ఒకే రైల్వేజోను వుండగలదనే, ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

సెంట్రల్ టెలిగ్రాఫ్ ఆఫీసు ఆవరణలో యేర్పాటయిన ఈ ప్రారంభోత్సవ సభలో తొలుత విశాఖ డివిజనల్ టెలిగ్రాఫ్ యింజనీర్ శ్రీ ఎ. వి. రాయుడుగారు స్వాగతం పలికారు.

తర్వాత ఆంధ్రసర్కిల్ తంతి తపాలాశాఖ డైరెక్టర్ శ్రీ ఎ. స్వామినాథన్‌గారు అధ్యక్షత వహించి ఎక్స్ఛేంజిని గురించిన పూర్వాపరాలను వివరించారు.

అటుపిమ్మట శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ఎక్స్ఛేంజిని ప్రారంభించి యిలా అన్నారు:

ఆంధ్రులం యిప్పుడు మూడు రైల్వే జోనులక్రింద, రెండు తంతితపాలా సర్కిల్స్ క్రింద విభజింపబడి వున్నాము. మనం అడుగుతూ వచ్చింది ఒకేజోను, ఒకేసర్కిల్ అయి నప్పటికీ యిస్తే అడిగిందానికన్నా యెక్కువ యివ్వడం లేకపోతే అసలే లేదు అనే మోస్తరుగా ఆంధ్రులకు బుద్ధిగురోంది" అన్నారు.

త్వరలోనే తంతితపాలా సర్కిల్ ఒకటిగా రూపొందడం మూడాలహ మన్నారు.

అయితే రైల్వేజోను విషయంలో మన కింకా అంత అదృష్టం కట్టలేదు.

విశాఖపట్నం ట్రంక్ లైన్సుద్వారా కలుపబడ్డ, బెజవాడ, మద్రాసు, జాగర్లపూర్, రాయపూర్‌లతో పోలిస్తే ఇంకా సంబంధం తగిలివుండడం సంతోషదాయకమే అయినా, రాష్ట్రపు రాజధాని హైద్రాబాద్‌తో అట్టి సంబంధం కలుపకపోవడం శోచనీయమని, దీనిని ధర్తీచేయాలని కోరారు.

తంతితపాలా సౌకర్యాలవిషయంలో ఆంధ్రప్రదేశ్ మనుపటికన్నా అభివృద్ధి సాధించినట్లు యిచ్చిన లెఖలబట్టి బోధపడుతుందని, కాని మిగతా రాష్ట్రాలతోపోల్చి లెఖలిస్తేమన స్థానమేమిటో బోధపడేదని అన్నారు. అన్ని విషయాలలోనూ మనం కొంత వరకు నిర్లక్ష్యం చేయబడ్డామని చెబుతూ యీ విషయమై ముఖ్యమంత్రిని గమనయితకన్న యెక్కువ మాట్లాడ్డం బాగుండదన్నారు.

గ్రహకు శ్రీ తెన్నేటి విశ్వనాథం గారు కూడా హాజరైనారు.

భోజన శాఖ చీఫ్ ఇంజనీర్ ఆఫీసర్ శ్రీ ఒ. వి. అప్పారావుగారి కందన సమక్షంలో సభముగిసింది.

సూర్యాపేట లావుని భూములు

రైతులకు విజ్ఞప్తి

సూర్యాపేట, జూలై 1

సూర్యాపేట తాలూకా రైతు సంఘము ఈ దిగువ ప్రకటన చేస్తున్నది.

సూర్యాపేట తాలూకాలో లావుని భూములు సాగుచేసిన రైతులందరిని ఎకరి అనుమతితో భూములు స్వాధీనము చేసినారని జూలై 15 లోపల జాబాలు యివ్వాలని ప్రభుత్వం నోటీసు జారీ యిస్తున్నది.

అనేక సంవత్సరాలనుండి రైతులు బంచరాయి భూములు సాగుచేసి పందలరూపాయల శానులు (పెశాలీలు) కట్టినారు. అట్టి భూములపై రికార్డులను పాత్కులను తెలియజేస్తూ, తహసీలులో దరఖాస్తులు పెట్టుకొనకపోతే కాల నష్టము వాటిల్లును.

కావున తక్షణమే జూలై 15 లోపల రైతులంతా సూర్యాపేట రైతుసంఘ ఆఫీసుకు వచ్చి తహసీల్దారు దగ్గర దరఖాస్తులు పెట్టుకొనవలయును. వచ్చేటప్పుడు తమ తమ నోటీసులు వెంట తీసుకురావలెను.

సభలు సమావేశాలు

గుంటూరుతాలూకా యువజనసంఘ కార్యవర్గ సమావేశం ఈనెల 14 వ తేదీ ఉదయం 11 గంటలకు కాట్రా యువజనసంఘ కార్యాలయంలో జరుగుతుంది.

* * *

కృష్ణాజిల్లా విద్యార్థి ఫెడరేషన్ కార్యవర్గ సమావేశం జూలై 12 వ తేదీ ఉదయం 10 గంటలకు విజయవాడ (మాకినేనివారి మఠం)లో జరుగుతుంది.

* * *

కైకలూరు తాలూకా కమ్యూనిస్టు కమిటీ సమావేశం కైకలూరులో జూలై 8 వ తేదీ పగలు 12 గంటలకు జరుగుతుంది.

లేఖలు

కొట్టాలపల్లె హైస్కూలు విషాదపరిస్థితులు

ఆర్యా,

కొట్టాలపల్లె బోర్డుహైస్కూలు పరిస్థితులు యెన్నడూ లేనంత హీనంగా పరిణమించినవి. ఉపాధ్యాయుల విద్యాబోధనలోని అశ్రద్ధవల్ల, ప్రధానోపాధ్యాయుల పరిపాలనలో నీతి నియమాలు లోపించినందువల్ల, గ్రామపెద్దలమధుమధనములవల్ల, ఇంకొకవైపు విద్యార్థుల అవిధేయతవల్ల పాఠశాల పరిస్థితులు బాగుతగ్గి పోతున్నవి.

మచ్చుకకు కొన్ని ఉదాహరణలు ఎక్కడకతంది ఈ ఉపాధ్యాయులు గ్రామములోని సామాన్య ప్రజలతో పేకాట ఆడుతున్నారు.

ఇక ప్రధానోపాధ్యాయులవారు సుమారు 11 గంటలకైనా పాఠశాలకు రారు. వచ్చిన శుభవార్తనైనా వారు బోధించు కాలము, బోధనాపద్ధతులు అంతంతమాత్రమే వుంటున్నవి. 1957-58 లో జరిగిన జాతీయ కార్యక్రమ సందర్భంలో మూడుజేసిన ఛబ్బుకు దుర్వినియోగ పరచుటయు, 1958 – 1959 సంవత్సరం పాఠశాలస్టోర్సువిషయంలో జరిగిన అక్రమాలు, ప్రతివర్షమూ గత సంవత్సరపు లెక్కలు తేల్చక విద్యార్థుల కిచ్చవలసిన డబ్బు కాజేయు యిత్యాదులేకాదు.

ఇక గ్రామపెద్దల చర్యలు ఏమీ బాగులేవు. ఒక ఉపాధ్యాయుడు తన కతిలో ఒక బాలుని దండించగా ఆ బాలుని తండ్రి ఆ ఉపాధ్యాయుని కొట్టబోయినప్పుడు గ్రామములోని పెద్దలు మౌనం వహించారు.

ఈ మధ్యకాలం జూన్ 4 వ తేదీన పాఠశాల తెరచినను జూలై 1 వరకు పోజుపట్టి తయారు చేసుకోలేదంటే పాఠశాల ఏ దశలోనున్నదో అలాగే చిత్రమతో నవచ్చును.

పాఠశాల భవన నిర్మాణమునకై గ్రామీణ ప్రజలు దాదాపు లక్షరూపాయలు ఖర్చుపెట్టిన సంగతి మరచిపోరాదు. విద్యాశాఖాధికారులు తగు చర్యలు, విచారణలు జరిపి పరిస్థితులను బాగుచేయ గోరదను.

పి. పాపయ్యరెడ్డి,
కొట్టాలపల్లె.

నాజర్‌తోటా, అరబ్బు రివల్టర్ విక్రయంకుంత్రిలోనూ సంభవించిన ముగించుకొని హాబిట్స్ కైరోనుంచి తెరిచా వెళ్ళారు.



తయారు చేయువారు:
జెరాడ్ ఎలక్ట్రానిక్ ఇండస్ట్రీస్
38, మింట్ స్ట్రీట్, మద్రాస్ - 3.
అథరైజ్డ్ డీలర్స్:
రాధాస్ రేడియో మార్ట్
స్టేషన్ బజార్ పేట, నెల్లూరు.
గోలి భీమారావు
పెయింట్‌హౌస్, తెనాలి.


డయమండ్
ఎలక్ట్రిక్ కేబిల్స్
మరియు వైర్‌లలో
మిక్కిలి ప్రఖ్యాతిగాంచిన పేరు
బలమైనవి
నమ్మకైనవి
పొదుపైనవి
DIAMOND CABLES
ఫోన్: 20719
డయమండ్ రబ్బర్ వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్,
278, వాగ్దేవి వీధి, బొంబాయి-3

జిందా తిలిస్మాత్ నకిలి ట్రేడ్‌మార్కు

నిందితునికు ఒకనెల కఠినశిక్ష, రు 200/-ల జరిమానా

గుంటూరుజిల్లా తెనాలి ప్రిన్సిపల్ మున్సిఫ్ కోర్టుచే తీర్పు

కొమ్మాల క్రిందట పేము గుంటూరుజిల్లా తెనాలిప్రిన్సిపల్ మున్సిఫ్ మేజస్ట్రేట్‌కోర్టులో వెంకటేశ్వరరావు వగైరాలమీద ఇండియన్ పీనల్‌కోడ్ సెక్షన్ 482, 483 మరియు 486 ల క్రింద జిందా తిలిస్మాత్‌యొక్క ట్రేడ్‌మార్కు నుపయోగించినందులకున్నూ, జిందా తిలిస్మాత్‌ను ఇమిటేట్ చేస్తూ జిందా తిలిస్మాత్ పేరు క్రింద నకిలీమందును తయారుచేసినందుకున్నూ మరియు దాని విడుదల, అమ్మకములకున్నూ, కార్టూన్లు వుపయోగించినందులకున్నూ, డైరెక్షన్‌స్లిప్స్ కాపీ చేసినందుకున్నూ ప్రసిద్ధమైన జిందా తిలిస్మాత్ బొషధమునలెనే ఒక యిమిటేషన్ యూనానిమందును అమ్మినందులకు, నకిలీ తయారుచేసినందుకు వ్యతిరేకంగా ఒక క్రిమినల్ కేసు నైలు చేసియున్నామని మీ రెరిగిన విషయమే.

ఈ కేసు తొలిదశలో, శ్రీ మున్సిఫ్ మేజస్ట్రేట్‌గారు యీ కేసు ప్రాముఖ్యతను దృష్టిలో వుంచుకొని, క్రిమినల్ ప్రొసీజర్‌కోడ్ సెక్షన్ 146 క్రింద నకిలి మరియు ఇమిటేషన్ జిందాతిలిస్మాత్‌మందు సంతను, లేబుల్సు, కార్టూన్లు, మరియు డైరెక్షన్ స్లిప్స్, మరియు ప్రింటింగ్ బ్లాకులోపహా, స్వాధీనపరుచుకొనుటకుగాను స్పెషల్ పోలీసువారికి ప్రత్యేకసహాయం పొందుటకుపీలు కలిగించి తద్వారా యిమిటేషన్ మరియు నకిలీవస్తువులను పట్టుకొనుటకు ఆర్డరు యిచ్చియున్నారు. తదనుగుణంగా, ప్రత్యేకసహాయంతో స్పెషల్ పోలీసు అనేకప్రాంతాలు పరిశోధించి విందితుల నుండి ఘమారు 50 సేల లేబుల్సు, ఒక లక్షకుపైగా డైరెక్షన్ స్లిప్స్, ఇమిటేషన్‌మందు సీసాలు, జిందా తిలిస్మాత్ కార్టూన్లు, చిన్నా పెద్దా కలసి 6 ప్రింటింగ్‌బ్లాకులు, అక్కడవున్న ఇమిటేషన్ ప్రోడక్టులకు సంబంధించిన తదితర అనేక వస్తువులను పట్టుకొని, సెక్షన్ 202 క్రింద ఒకరిపోర్టులో పహా కోర్టులో డిపాజిట్ చేసియున్నారు. ఫిర్యాది స్టేటుమెంటు ప్రకారం, నిందితులు జిందా తిలిస్మాత్‌యొక్క ట్రేడ్‌మార్కుకు మరియు దానిపేరుకు నకిలీని ఉపయోగించారనియు, తద్వారా ఇండియన్ పీనల్‌కోడ్ సెక్షన్స్ 482, 483, 485 మరియు 486 ల క్రింద నేరము చేసినారనియు, ఇమిటేషన్‌మందును వుపయోగించుటద్వారా నిజమైన జిందా తిలిస్మాత్ బొషధప్రాశస్త్యమును భంగపరచినారనియు ఫిర్యాదు చేసియున్నారు.

ట్రేడ్‌మార్కును యిమిటేట్ చేసిన యీ కేసు గుంటూరుజిల్లాలోను, దాని పరిసర ప్రాంతాలలోను కొన్ని ప్రాముఖ్యతను కల్గియున్నది. కారణమేమనగా, ఈ పరిసర ప్రాంతాలలో నిందితులు యీ నకిలి జిందా తిలిస్మాత్‌ను అధికసంఖ్యలో బహుళవ్యాప్తిచేసి యుండుటచే, జిందా తిలిస్మాత్ నుపయోగించిన ప్రజలకు హానికల్గియున్నది. ఫిర్యాదితరపున, నిందితుల తరపున చేసిన వాదనలను శ్రీ మేజిస్ట్రేటు విన్నవిదవ, పార్టీలు తగినంత సాక్ష్యంహాజరు మీదట, పార్టీల, న్యాయవాదుల వాదనలు విన్న తదుపరి, కార్టావా జిందా తిలిస్మాత్, హైద్రాబాదువారి తమకూలంగా 1-8-1959 న ఒకతీర్పునిచ్చారు. ఒకటవ నిందితుడైన వెంకటేశ్వరరావునకు ఇండియన్ పీనల్‌కోడ్ 482, 483, మరియు 486 సెక్షన్లక్రిం

తుంగభద్ర హెడ్ వర్క్స్: ఆంధ్రకు బదిలీ చేయాలని మంత్రి సూచన

(వి. వి.) హైదరాబాద్, జూలై 4

తుంగభద్రప్రాజెక్టు గురించి ఆంధ్ర-మైసూర్‌ల మధ్య నున్న వివాదాన్ని పరిష్కరించడానికి బళ్ళారిజిల్లాను అనుకుంటున్న కొంత ఆంధ్రప్రాంతాన్ని మైసూర్‌కు బదిలీ చేస్తామనీ, తుంగభద్ర హెడ్‌వర్క్స్ ప్రాంతాన్నంతనూ ఆంధ్రకు బదిలీ చేయవలసిందనీ తాము మైసూర్ ప్రభుత్వానికి సూచించినట్లు ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల శాఖామంత్రి శ్రీ నరసింగరావు గారు నిన్న తెలియజేశారు.

ఉభయవాగులపై ఆర్వీడక్టుకు ప్రారంభోత్సవం చేస్తూ మంత్రి పైవిధంగా అన్నారు.

మైసూరవరణాగా కురో రెండు ప్రత్యామ్నాయ సూచనలు చేశారు. మైసూరు ప్రభుత్వానికి ఇరిగేషన్ మంత్రి వెల్లడించారు. తుంగభద్ర ప్రాజెక్టులోని నీటిని బదిలీచేస్తే, మైసూర్ రాష్ట్రంలోని కేవలం ఎకరాల ఆయకట్టుకు నీరు అందించగలమని ఆంధ్ర ప్రభుత్వం గ్యారంటీ యిస్తుందని ఒకసూచన, హెడ్ వర్క్స్, కాల్వల నిర్వహణను స్వతంత్ర సంస్థయైన తుంగభద్ర బోర్డుకు అప్పగించాలని ఇంకొకసూచన చేశారు.

ఉభయరాష్ట్రాలకుమధ్య ఏకాభిప్రాయం ప్రాజెక్టు సమస్యపరిష్కారానికి ఇంకా వస్తూంది లేదన్నారు. ఎందుచేత వంటే, మైసూర్‌లో సూచయ్యే ఆయకట్టు పరిస్థితి అంత ప్రధానమైనది కాదన్నారు. దానికి ప్రాధాన్యతనిస్తే ఆంధ్ర ప్రదేశ్‌లోని ప్రధాన ఆయకట్టుకు యిబ్బంది కలుగకుండా చూస్తారు. అందుచేత హెడ్ వర్క్స్ మూలకు ఉభయ రాష్ట్రాల మధ్య పైచెప్పిన ప్రాంతాలను బదిలీ చేసుకోవాలనీ, అందు కొత్త సమస్య యేమీ తలెత్తదనీ మంత్రి అన్నారు.

గద్వాల్, ఆలంపూర్ తాలూకాల పరిస్థితి

తుంగభద్ర నీరు గద్వాల్, ఆలంపూర్ తాలూకాలకు అందే అవకాశాన్ని గూర్చికూడా శ్రీ జక్కిసింగరావు గారు ప్రస్తావించారు. మైసూరు ప్రభుత్వానికి, మాజీ హైదరాబాద్ ప్రభుత్వానికి మధ్యజరిగిన ఒప్పందం రికార్డు యత్నం కనబడ్డంలేదనీ, అయితే దూర పృష్ఠకర విమర్శనాలనీ చెప్పారు. తుంగభద్ర ప్రకారం గద్వాల్, ఆలంపూర్ ప్రాంతాలు తుంగభద్ర ప్రాజెక్టు నీటిని, విద్యుచ్ఛక్తిని పొందడానికి హక్కు కలిగి వున్నాయన్నారు. వాని యిటీవలి కాలంలో ఆంధ్ర, హైదరాబాద్ రాష్ట్రాలలో కేంద్ర జలవిద్యుత్ కమిషన్ జరిపిన ఉత్తర ప్రత్యుత్తరాలను బట్టి, మాజీ హైదరాబాద్ రాష్ట్రానికి చెందిన ప్రాంతంలో మొదటిదశలో ప్రాజెక్టు నీటి, విద్యుచ్ఛక్తికి పంపకం లో 25 శాతం, ఆపై దశలో 35 శాతం చూడా పొందడానికి హక్కు కలిగి వున్నాయన్నారు.

చివరకు "ఉత్తర, దక్షిణ గద్వాల్ కాల్వలు" అని సూచించే గుర్తుగల లోతైనకూడా మైసూర్ ప్రభుత్వం తొలగించడం కోదగినదే నన్నారు. లోతును తొలగించినంత మాత్రాన సమస్యను కిరాయిచుటంలో తొలగించడం, తుడిచివేయడం సాధ్యంకాదు కనుక అన్నారు. గద్వాల్ కాల్వ తుంగభద్ర లోతు అడుగుకంటే ఎగువన వుండడంలో అర్థంలేదన్నారు ప్రాజెక్టు జలవిద్యుత్ పథకంలో నీటి పారుదల, విద్యుచ్ఛక్తి కాలువ మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు ఇక్కడకు 115 మైళ్ళదూరంలో ఉన్న ఉప్పల ఆర్వీడక్టుకు ప్రారంభోత్సవం చేస్తూ అన్నారు.

ఆంధ్రలో ప్ర. సో. పార్టీ భవితవ్యం

హైదరాబాద్, జూలై 4

త్రాత్తగా ఏర్పడిన సోషలిస్టు డెమొక్రటిక్ పార్టీతో ఆంధ్రదేశంలోని ప్ర. సో. పార్టీ విలీనం సమస్యలేదని ఆంధ్ర ప్ర సో. పార్టీ ప్రతినిధి ఒకరు ఇక్కడ అన్నారు.

అయితే ఆ పార్టీతో సహకరించి పని చేయవచ్చునని అయన అన్నారు.

అఖిల భారత పి. ఎస్. పి. కార్యదర్శి శ్రీ ప్రేమచాసిన్ ఆంధ్ర పర్యటనలో 10 వ తేదీన ఇక్కడకు రానున్నారు.

నవ్య సాహితీసమితి బహుమతులు

హైదరాబాద్, జూలై 4

తెలుగు రేయసంపుటి తిన్న కథల సంపుటి, జాతరం, కవలలకు ఒక్కొక్కదానికి రు 116 చొప్పున బహుమతులు యిస్తామని నవ్య సాహితీ సమితి కార్యదర్శి వారు ఒక ప్రకటన చేశారు. ఈ పోటీలో పాల్గొనేవారు తమ పుస్తకాలను రెండేసి ప్రతులు చొప్పున జనవరి 5 1960 లోగా తమ కార్యాలయానికి పంపించాలని కోరుతున్నారు. చిరునామా: కార్యదర్శి, నవ్య సాహితీ సమితి, 20 బోయిగూడ, సికింద్రాబాద్.

నేపాల్ కొత్త విదేశాంగ మంత్రి

భాట్మాండు, జూలై 8

నేపాల్లో డాక్టర్ తుల్సి గిరి కొత్తగా విదేశాంగ మంత్రిగా నియమితులయ్యారు. ఇంతవరకు ప్రధాన మంత్రి కోయిరాలాయే యీ శాఖను కూడా చూస్తుండేవారు. ప్రధాని కొయిరాలా రక్షణశాఖ మంత్రిగా కూడా ఉంటారు.

ప్రొద్దుటూరులో నెలకొల్పవలచిన పాలిటెక్నిక్

వేరేచోటకు మార్చబడదని రాష్ట్ర ప్రభుత్వ సాంకేతిక విద్యా డైరెక్టరు హామీ

(విశాలాంధ్ర విశేషం)

హైదరాబాద్, జూలై 4

ప్రొద్దుటూరులో పాలిటెక్నిక్ కేంద్రాన్ని నెలకొల్పటకు అన్ని సన్నాహాలు పూర్తి అయి, జూలైలో ప్రారంభించనుండగా కేంద్ర ప్రభుత్వ ఉపసంఘం దీనిని మరోచోటికి బదిలీ చేయాలని సూచించడంతో ఇక్కడ తీవ్రాందోళన బయలుదేరింది

ఇక్కడి పౌరులు సుమారు లక్ష రూపాయలు విరాళం యిచ్చారు పాలిటెక్నిక్ ప్రారంభమవుతుందని పత్రికలలో ప్రకటించారు అశేషమంది విద్యార్థులు దరఖాస్తులు పెట్టారు. కలెక్టర్ అధ్యక్షతన ఏర్పడిన ఒక కమిటీ పరిశీలన జరిపి కేంద్రాన్ని నెలకొల్పటకు తగిన భవనాన్నికూడా నిర్ణయించారు. ఇటువంటి స్థితిలో పిఠాపురం కేంద్రప్రభుత్వ ఉపసంఘం వారి అభ్యంతరం వచ్చిపడింది. దీనితో ప్రజలలో చాలా ఆశాభంగం, ఆందోళన ఏర్పడ్డాయి.

కాకినాడలో పర్యటించిన శ్రీ వై తుర్యారెడ్డి ఆంధ్రప్రదేశ్ సాంకేతిక విద్యాడైరెక్టరును ఇటీవల కలుసుకొని పాలిటెక్నిక్‌ను ప్రొద్దుటూరులో నెలకొల్పటట్టు చూస్తామని డైరెక్టరు హామీయిచ్చారు. ఇంత సమాచారం జరిగిన తరువాత చేరేచోటికి మార్చే సమస్య లేదన్నారు. అందుచేత ప్రొద్దుటూరు ప్రజలు ఆందోళనపడ నవసరంలేదన్నారు.

పాలిటెక్నిక్ ప్రారంభించే తేదీలను త్వరలో ప్రకటిస్తామని అన్నారు

వనపర్తికి విద్యుచ్ఛక్తి సరఫరా

ఆగస్టు 15 నుండి ప్రారంభం కావచ్చు

హైదరాబాద్, జూలై 4

వనపర్తి విద్యుచ్ఛక్తి సరఫరా కేంద్రంపై అధికారులకు యజమానికి ప్రభుత్వం యిచ్చిన నోటీసు గడువు ఆగస్టు 13 వ తేదీతో ముగుస్తుందనీ, ఆగస్టు 15 వ తేదీనుండి వనపర్తి ప్రజలకు విద్యుచ్ఛక్తి సరఫరా అవుతుందనీ నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు గారు చెప్పారు.

అమ్మకం పన్ను అక్రమ వసూళ్లు

శ్రీ సీతయ్యగుప్త నిరసన

హైదరాబాద్, జూలై 4

అక్రమపన్ను అధికారులకు మొర పెట్టినప్పటికీ తమ కేంద్రాలలో అమ్మకం పన్నును అక్రమంగా వసూలు చేస్తున్నారని ఆంధ్ర ప్రదేశ్ ధాన్యం, గింజల వర్తకులుంచు అధ్యక్షుడు శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త ఒక ప్రకటన చేశారు.

సంగారెడ్డి, ఉప్పల్‌కంజ్, మహబూబ్ నగర్, ముత్తారిగంజ్ మొదలైన చోట్ల ఇట్టి అక్రమవసూళ్ళు జరుగుతున్నాయనీ, ఇందులకు స్వేచ్ఛగా వర్తకం చేసుకోడానికి ఆటంకంగా ఉంటుందనీ, కృత్రిమంగా కొరతఏర్పడి ధరలు పెరుగుతున్నాయని అన్నారు.

జూలై 22 వ తేదీన జరిగే సంఘ సమావేశంలో ఈ సమస్యను చర్చిస్తామని తెలియజేశారు.

గ్రామ లెక్కల తయారీకి రిజిష్టర్లు, అచ్చు ఫారాలు

తెలంగాణా గ్రామోద్యోగులకు మంజూరు

హైదరాబాద్, జూలై 4

తెలంగాణా పట్వారీలకు గ్రామ లెక్కలు తయారుచేయడానికి కావలసిన రిజిష్టర్లు, అచ్చుఫారాలు యివ్వడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతిణీ పత్రిక తిరిగి రిజిష్టరు పుస్తకాలు, రకిదు పుస్తకాలు మొదలైనవి యివ్వడానికి ఉత్తర్వులు జారీచేశారు. అందుచేత తెలంగాణాలోని పట్వారీలందరూ ప్రతిణీ పత్రిక, ఫారాలు అంతేతవరకు 1959 సంవత్సరానికి కొత్తలెఖలు తయారుచేయగలరని తెలంగాణా గ్రామాధికార్ల సంఘ కార్యాలయంవారు తెలియజేస్తున్నారు.

రవాణా సహకార సంఘాలను ప్రోత్సహించాలి

అభివృద్ధిసమితి నిర్ణయాలు

హైదరాబాద్, జూలై 2

రవాణా సహకార సంఘాలను ప్రోత్సహించవలసిందిగా రవాణా అభివృద్ధిసమితి జూన్ 24 వ తేదీన ఢిల్లీలో సమావేశమై రాష్ట్ర ప్రభుత్వాలకు సలహా యిచ్చింది.

అయిదులక్షలు అంతకు మించిన జనాభాలో కొత్తగా నిర్మించిన అన్ని పంచాయతీలకు టోల్ పన్ను వసూలు చేయాలనీ ఈ డబ్బును రవాణా అభివృద్ధి పథకాలకు వెచ్చించాలనీ సమావేశంలో సూచించారు.

సమావేశంలో పాల్గొన్న కొన్ని రాష్ట్రాలప్రతినిధులు మోటారు ప్రమాదాలు అధికమవకుండ రవాణా పరిక్షేమ జాతీయ కరణ కార్యక్రమాన్ని పాడిగించడానికి అవకాశం యివ్వాలని కోరినట్లు తెలస్తోంది.

అన్ని రాష్ట్రాలలోను మోటారు బస్సులకు ఒకేరకమైన పన్ను నిర్ణయించాలని కూడా సమితివారు నిర్ణయించారు.

తుగ్లక్ ఉత్తర్వు

అనంతపురం, జూలై 5

ఒంగోలు మునిసిపల్ కమీషనర్ శ్రీ రాధాకృష్ణయ్యశెట్టి అనంతపురం మునిసిపాలిటీకి బదిలీ అయినారు. అనంతపురం మునిసిపాలిటీలో పదిహేడు సంవత్సరాలు కమీషనరుగా పనిచేసిన శ్రీ ఆదినారాయణయ్య ప్రస్తుతం గుంతకల్లు మునిసిపల్ కమీషనరుగా వున్నారు. అనంతపురం మున్సిపాలిటీ శ్రీ రాధాకృష్ణయ్యశెట్టిని గుంతకల్లుకు బదిలీ చేస్తూ ఐ. జి. తన ఉత్తర్వులను సవరించారు. వారి అనంతపురం మునిసిపల్ చైర్మన్ శ్రీ కేశవా సుబ్బయ్యశెట్టి ఈ విషయంలో తీవ్రంగా కల్పించుకొన్నారు. శ్రీ రాధాకృష్ణయ్యశెట్టి కార్యదక్షుడు అయినందువల్ల, అయనను అనంతపురంలోనే వుంచాలని ఐ. జి. ని కోరారు. అనంతపురం మునిసిపల్ సిబ్బంది సరళ ఆందోళన చేశారు దానిపై ఐ. జి. టెలిగ్రాం ఉత్తర్వు పంపిస్తూ శ్రీ ఆదినారాయణయ్యను అనంతపురంలోనే భాధ్యతలప్పగించారు.

అప్పుడు హైదరాబాదులో వున్న శ్రీ కేశవా సుబ్బయ్యశెట్టిగారు ప్రభుత్వం పై వత్తిడితెచ్చారు. ఐ. జి ఉత్తర్వును సరళ మార్చి, శ్రీ ఆదినారాయణయ్యను తిరిగి గుంతకల్లుకు పంపిస్తూ ఉత్తర్వు చేశారు. (వి. వి.)

అమ్మకంపన్ను చెల్లించకపోతే ఆరునెలలు శిక్ష

హైదరాబాద్, జూలై 4

అమ్మకంపన్ను చెల్లించనివారికి ఆరు నెలలకు మించకుండా విడిచిపెడు విధంగా ఉత్తరప్రదేశ్ అమ్మకంపన్ను సవరణ సంఘం చేసిన విధాన్నను రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది.

మైకా కార్మికులకు రు 1050 లు పరిహారం

నెల్లూరు, జూలై 1

నెల్లూరుజిల్లా కుంట్ల తాలూకా చిలకపాడు మైకాగనిలో 1955 లో ప్రమాదం జరిగి ఎడమచెయ్యి పోగొట్టుకున్న శ్రీ పాలపర్తి చిన్నయ్య (వెంకటగిరి) గారికి రు 1050 లు యజమానులు శ్రీ కాకాటి సంజీవిశెట్టిగారి తరఫున గూడూరులో శ్రీ చిన్నపురెడ్డి సుందర రామిరెడ్డి గారు రు 1050 లు చెల్లించారు.

ఆంధ్రప్రదేశ్ మైకా వర్కర్స్ యూనియన్ కార్యదర్శిగా కృషి చేసిన ఫలితంగా యజమానులు చట్ట ప్రకారం పరిహారం చెల్లించడం జరిగింది.

రుద్రంపూరులో పోస్టాఫీస్

కొత్తగూడెం కాలరీస్, జూలై 1

కొత్త ఏరియా కొత్తగూడెం కాలరీస్‌లోని రుద్రంపూరు ఏరియాలో పోస్టాఫీసు తెరవబడింది. కొత్తగూడెం పోస్టుమాస్టరు శ్రీ మీనన్ కొత్త పోస్టాఫీసుకు ప్రారంభోత్సవంజరిపారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ టి. బి. విఠల్ రావు (యం. పి.) పెంట్ల పెంపకం కార్యక్రమం, కవర్లు కొన్నారు.

హోటల్ యజమానులు శ్రీ వెంకట్రామన్, వర్కర్స్ యూనియన్ నాయకులు, శ్రీ మూర్తి (పి. టి. ఐ) కూడ ప్రారంభోత్సవానికి హాజరయ్యారు.

అగ్నిప్రమాదం

ఒంగోలు తాలూకా భీమవరం హరిజనవాడలో నిప్పంటుకొని సుమారు 80 యిండ్లు కాలిపోయినవి. సుమారు రు 80,000 లు నష్టమైనట్లు అంచనా వేస్తున్నారు.

రాయల్ చెర్వు ఆయకట్టు రైతు సంఘం

పుత్తూరు, జూలై 3

చిత్తూరుజిల్లా రాయల్ చెరువు ఫిర్కా రాయల్ చెరువు నీటిపైన ఆధారపడి నడవలూరు, మిట్టూరు, కమ్మకండ్రిగ, గంగిరెడ్డిపల్లి, గొల్లపల్లి, సంతబయలు, ఊరాబాళ్ల కండ్రిగ, గొర్రె చేనుపల్లి, మచ్చిరెడ్డిపల్లి, బలిజపల్లి అను 10 గ్రామాలకు సంబంధించిన దారాపు 100 మంది రైతులు ప్రతిపాదనలు శ్రీ కె. వెంకట్రామనాయుడుగారి అధ్యక్షతన క్రింద, గంగిరెడ్డిపల్లిలో జూలై 2 వ తేదీన సమావేశమయ్యారు.

దండ్రపాని కాలువ నీళ్లు పార్టీ కార్యదర్శి శ్రీ కె. కృష్ణారెడ్డి గారు ప్రత్యేకాభ్యర్థనపై హాజరైనారు.

రాయల్ చెరువు కట్టుకాలువ రిపేర్లు, చెరువు తూమును పటిష్టంచేయడం ఏర్పరచి తలుపులు బిగించుటలో సహకరించాలని, సంఘం తరఫున విజ్ఞప్తి చేయుటకు తగిన సిబ్బందిని నియమించుటకు, చెరువు మీద ఆధారపడివున్న కరం కాల్వ రిపేరీలు జరిపించుటకు, పైగ్రామాలకు కరంటు పాధించుటకు రైతుసంఘాన్ని స్థాపించుకొన్నారు.

అధ్యక్షులు: శ్రీ కె. వెంకట్రామనాయుడు, ఉపాధ్యక్షులు: శ్రీ కల్లూరు చంగారెడ్డి, కార్యదర్శి: శ్రీ నల్లూరి చంద్రశేఖరుల నాయుడు, సహాయ కార్యదర్శి: శ్రీ పుత్తూరు నాగిరెడ్డి, కోశాధికారి: శ్రీ కూలుగుంట చంగారెడ్డి, మరి 80 మంది సభ్యులు.

సంఘప్రతినిధులు రైతులకు రాయితీ రూపాయకంటున కనీసం 1000 రూపాయలు వసూలుచేయుటకు తీర్మానించారు. తమ కనీస కోర్కెలను పాధించడానికి పట్టుదలతో పోరాడవలసినదని పట్టుదలతో పోరాడిన రైతులందరూ ఉత్సాహంగా వెళ్ళారు.

గెజెట్ ప్రకటనను భాతర్ చేయని ఉద్యోగి

సూర్యాపేట, జూలై 1

సూర్యాపేట తాలూకా పరగడ గ్రామంలో 8 సంవత్సరముల క్రితం హరిజనులు ఇంగ్లీషులుకూడ దరఖాస్తులు పెట్టుకొన్నారు. కలెక్టరు ఎన్నికల ముందు కుండల కాంగ్రెసు వారుకుని భూమి హరిజనులకు కేటాయిస్తూ గెజెట్‌లో ప్రకటించబడింది. పంచాయితీ కార్యదర్శి తిమ్మసిరి వైదుకుండి గిద్దాకు (రిటైర్డు ఇన్స్పెక్టరు), డిప్యూటీ కలెక్టరు దగ్గర భూమి కావలసిన అధ్యక్షులు తిరుమల చెప్పుకొనగా వచ్చినూచి అతనికి అనువైన ప్రదేశమని గమనించి భూమి హరిజనులకు ఇవ్వబడుతుందని నిర్ణయించారు. తాలూకా కాంగ్రెసు వారుకుని దైవ శ్రీ కర్మ తిరిగి తహసీల్దారుగారికి వ్రాతపూర్వకంగా ఆయన వచ్చి ఆ భూమి హరిజనులకు అనువైన ప్రదేశమని భూమి కుండులకు గరిష్ఠ పరిమితికంటే ఎక్కువభూమి వున్నదని తెలియజేశారు.

అయితే పట్టిలో కాంగ్రెసు వారుకుని ఇంగ్లీషులను స్థాపించి చూపించలేదు. గెజెట్‌లో ప్రకటించబడిన భూములను సహితం అధికారులు కాంగ్రెసువారి సిఫారసులకు లోబడి యిచ్చి తిరిగి ఆలోచించటం ఏమి సమంజసమని ప్రజలంటున్నారు.

పేద కార్మికులపై దౌర్జన్యం

పల్లాయిల్లి, జూలై 1

ఒంగోలు తాలూకా పల్లామిల్లి యువజనసంఘ కార్యదర్శి శ్రీ టి. వి. రాఘవాచారిగారిట్లు ప్రకటించారు.

ఒంగోలు తాలూకా పల్లామిల్లి గ్రామములోని స్థానిక భూస్వామి, కాంట్రాక్టరు అయిన శ్రీ రామసాని వేణుగోపాలయ్య, బి. ఏ., గారు నెల్లూరు జిల్లాకాని, కమ్మరపని చేసే పేద కార్మికుడైన మున్నం వేణయ్య అను వతిని తనకు ఎదురు మాట్లాడాడనే మిషతో కట్టుపగలు గ్రామ రచ్చ కర్రలకు పిలిపించి తన చుట్టుపైన గ్రామ మునసబులతో సహా పని మంచి కాడీలలో అతని మీదపడి అమానుషంగా కట్టెలతో, కాళ్ళతో తన్నారు. స్పృహతప్పి పడియుండగా, తిప్పి తాగినాడని గ్రామ మునసబులు, కరణంతో తప్పుడు రిపోర్టు వ్రాయించి (జూలై 18 న) కేసు పెట్టించాడు.

అగ్రహారంగా పరాయి గ్రామమైన ఎందుకూరట్టు కారని పల్లామిల్లి హరిజనులు (త్రైస్తవులు) అదుగగా, మా ఇంటివైపే దొమ్మీ జరిచ్చినారని, ఆ 28 గుర్రపుపైనూడా తప్పుడు కేసు పెట్టించి పోలీసుస్టేషనులో పెట్టించాడు. మరుసటిరోజున జారంతా లెయిలుమీద విడుదలయ్యారు. ఒంగోలు సబ్‌కలెక్టరుగారికి చెప్పబడ్డాడు. కాని వేతు రామయ్యగారు పల్లామిల్లి గ్రామ త్రైస్తవులు ఇతరులతో తక్కువకులపోలికి తన కంట్రాక్టుపని చేయుటేదనేలా వంటి "మీ పల్లెను శ్మశానమగా మారుస్తాను" చూడండి అని అంటున్నాడు. పోలీసు అధికారులకు తప్పుడు రిపోర్టులు పెట్టుకుంటూవున్నాడు అధికారులు ఇతని బారినుండి పేదలను కాపాడకపోవలెను.

సంఘనిధికోసం రైతులకద్ద యొక్క రూపాయకంటున కనీసం 1000 రూపాయలు వసూలుచేయుటకు తీర్మానించారు. తమ కనీస కోర్కెలను పాధించడానికి పట్టుదలతో పోరాడిన రైతులందరూ ఉత్సాహంగా వెళ్ళారు.

బరంపురంలో అంటురోగాలు

బరంపురం, జూలై 1

బరంపురం మ్యునిసిపాలిటీ ప్రస్తుతం కాంగ్రెసుపార్టీ పరిపాలన క్రింద యున్నది. గంజాంజిల్లా కాంగ్రెసు సంఘం అధ్యక్షుడు, మ్యునిసిపల్ చైర్మన్ అయిన శ్రీ బృందాచలం గారు నుమారు ఏడు సంవత్సరములనుండి బరంపురం మ్యునిసిపాలిటీ పరిపాలన సాగించుచున్నారు. వీరి పాలనలో బరంపురం ప్రజలు, రోటు పేషర్లు యిబ్బందులకు గురియై బాధపడుచున్నారు.

బరంపురంలో ఎక్కడ చూచినా కలరా, టైఫాయిడు, డయోరియా, డిసెంటరీ, పచ్చకామెర్ల రోగాలతో బాధపడుచున్న ప్రజలు అసంఖ్యాకంగా కనపడుచున్నారు.

శ్రీ బృందావన కాలనీలో గాని ఎప్పుడూ భువనేశ్వరంలో యుండి మ్యునిసిపల్ కార్యకలాపాలపట్ల ఎట్టి శ్రద్ధాశక్తులు కనపర్చకుండా వున్నారు పరిస్థితులు మరికొన్ని రోజులవరకు తీవ్రంగా నుండనిచ్చినట్లయితే బరంపురం పట్టణం పూర్తిగా రోగాల పుట్ట, కలాల గుట్టగా పరిణమించక తప్పదు.

ఉపాధ్యాయునిపై దౌర్జన్యం

కొత్తలూరు, జూలై 1

బనగొండ తాలూకా కొత్తలూరు ఎయిడెడ్ హైస్కూలులో 13 సంవత్సరం నుండి పనిచేస్తున్న ఒక సెకండరీ ఉపాధ్యాయునిపై గ్రామంలోని కొందరు పెద్ద మనుషులు దౌర్జన్యం సాగించారు.

గ్రామంలో ట్రైనింగ్ స్కూలయిన తమ కులమువారికి అంతకుముందున్న ఉపాధ్యాయుని స్థానం ఖాళీ కలుగుచు అ ఖాళీలో తమ అభ్యర్థిని పెట్టమని స్కూలు మేనేజరును నేను ఒత్తిడి చేశారు. అంతకుముందున్న ఉపాధ్యాయునిపై బలవంతంగా ఖాళీ చేయమని చెపడుతూయున్నారు. ఇందులో రాజకీయపార్టీ నాయకులు ముఖ్యంగా పాత "కృషిక్ లోక్ పార్టీ" వారు పాల్గొనుచున్నట్లు తెలుస్తుంది.

అనకాపల్లిలో తత్త్వశాస్త్రోపన్యాసం

అనకాపల్లి, జూలై 8

అనకాపల్లి లింగమూర్తి కాలేజీలో డాక్టరు కోటయ్యండ సుబ్బరాజుగారి ఆధ్వర్యాన్న నడుస్తున్న 'విజ్ఞానసమితి' వారు ఏర్పాటుచేసిన సభలో యిటీవల విశాలాంధ్ర సంపాదకవర్గ సభ్యులు శ్రీ ఏటుకూరు బలరామమూర్తిగారు 'మార్క్సిస్టు తత్త్వశాస్త్రము' గూర్చి ఉపన్యసించారు.

ఈ సభకు పట్టణంలో, యితర రాజకీయపార్టీల ప్రముఖులు, పెద్దలు 300 మంది విచ్చేశారు.

శ్రీ బలరామమూర్తిగారు మొదట మార్క్సిజం పూర్వం శాస్త్రీయ పరిశీలనను వివరించి, తత్పశ్చాత్ మార్క్సు, ఎంగెల్సుల యొక్క తత్త్వశాస్త్ర పురాణాదులను, భారతదేశంలోని తత్త్వశాస్త్ర పరిణామాన్ని గతిశాస్త్రిక పద్ధతిదృష్ట్యా వివరిస్తూ మాట్లాడారు.

క్రికెట్టు భారతజట్టు ఓటమి

లండన్, జూలై 4

భారత క్రికెట్టు జట్టుకు, ఇంగ్లాండు క్రికెట్టు జట్టుకూ ఇంగ్లాండులో జరుగుతున్న 3 వ టెస్టుమాచ్‌లో, భారతజట్టు ఓడిపోయింది. ఇంగ్లాండుజట్టు మొదటి

కేరళలో అరెస్టులు

తిరువనంతపురం, జూలై 6

కేరళ ప్రతిపక్షాలవారు పాలిస్తున్న పికెటింగులో, అరెస్టుకాబడినవారిలో శ్రీమతి ఉదయభానుమ (కాంగ్రెసు యం. పి.), పి. యస్. పి. కి చెందిన శ్రీ కె. బి. మీనాక్షి (యం. పి.), అనుచరులు కలరు.

శ్రీమతి ఉదయభానుమ ఎర్నాకులం, కట్టెయం కాలేజీలకు పికెటింగు చేశారు.

ఎర్నాకులంలో స్త్రీలు ఈ దినం ఎక్కువగా పాల్గొనగా పిల్లలు, పురుషులను, మహిళలను కొంతమంది పికెటింగుచేశారు.

అంగామాలిలో కొంతమంది మహిళలను పోలీసులు అరెస్టుచేశారని ప్రభుత్వ ప్రకటన.

"పంచాలంకర్డ, ఉదయం కుమారు పన్నెండుగంటలకు ప్రభుత్వబస్సులకు ఒకగుంపు అటకాయించారు. కారు నుండుపైనుకు రోళ్ళతో ప్రయోగించవలసి వచ్చింది. తిరువనంతపురం జిల్లాలో నేడు సంగడపడ్డ ప్రభుత్వ హైస్కూలును నిప్పుపెట్టారు. కాని పోలీసులు, స్థానికప్రజలు మంటలను ఆర్పివేశారని" ప్రభుత్వం ప్రకటించింది.

చెరకూర్, పరవన్నూర్ అనర్హ, ప్రభుత్వ బస్సులను కొంతమంది గుంపు అటకాయించి, ఇంజనులో ఉప్పు, పంచదార పోశారనీ, పోలీసులు ఒక కేసును రిజిస్టరు చేశారని ప్రభుత్వం ప్రకటించింది.

'విముక్తి ఉద్యమ' కారులు నిన్న ఉదయం తిరువనంతపురంలో రెండు ప్రభుత్వ బస్సుల టైర్లను, గాలిని తీసివేశారు. పజరక్ గాడి వద్ద ఒక బస్సు పై రాళ్ళు రువ్వినా ఫలితంగా రెండు బస్సుల అద్దాలు పగిలిపోయాయి. బస్సు డ్రైవర్ల కిద్దరికి గాయాలు తగిలి ఆసుపత్రిలో చేర్చబడ్డారు.

కరికెదవల్లిలో కూడ ఉద్యమకారులు బస్సులపైన్లగాలి తీసివేశారు.

కాథలిక్కుల కేంద్రమయిన కాలిక్సెరీ వద్ద (కొట్టాయం జిల్లా) బస్సులవద్ద పికెటింగు చేస్తున్న కారిని అరెస్టుచేసినందుకు పోలీసులపైకి రాళ్ళతో దాడిచేశారు. ఒకకానిస్టేబిల్ తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తుంది.

దఫా 488 పరుగులు చేశారు.

భారతజట్టు రెండవదఫా బ్యాటింగులో 149 పరుగులకే అంతా అవుటయిపోయారు. రెండవదఫా బ్యాటింగులో భారతజట్టు 161 పరుగులు చేశారు. ఆవిధంగా మూడోటెస్టులో కూడా భారతజట్టు ఏమీ తన ప్రతిభను ప్రదర్శించలేకపోయింది. నేటితో ఆట, మూడు రోజులకే ముగిసింది.

మేడ, స్థలం అమ్మకం

నా కాలాపాక విజయవాడ గవర్నరుపేటలో రెండంతస్తుల మేడ లో A. R. P. బ్యాంక్ ఎదుట గా నెం. 24-20-648 క. గల బిల్డింగు అనగా సుమారు 440 చ. గజములు కలదు. అందులో రెండంతస్తుల మేడయున్నూ, మేడపైన భోజనపెంటిల్లున్నూ, ఎలక్ట్రిసిటీ, నీటి కుళాయి, పోర్టికోలు, మన్నుపరిగడలు కలిగి కనుక ఈ బిల్డింగు నేను విక్రయించ తల్చినాను. కనుక కొనదల్చినవారు ఈ క్రింద అడ్రసులవారి కాళుగుపడేటట్లు విషయములు తెలియగలవు.

చుండూరు కాలా త్రిపురసుందరమ్మ, C/o శ్రీ మాదేపల్లి దుర్గాప్రసాద్‌రావు జనరల్ మర్చంట్సు- పంచదార్లపాటిగారిది, విజయవాడ.

తిరిగి ఆరోగ్యమునుగాపూర్తి స్వస్థత చేకూరుతుంది!

ఆరోగ్యమునకు హితవైన

వాటర్‌బరీస్ కాంపౌండ్

వాడుడు

వాటర్‌బరీస్ కాంపౌండ్ టానిక్కును ప్రపంచములో ఆరోగ్యమును వాంఛించు పిన్నలు పెద్దలు అందరూకూడా ఆరోగ్యము నిచ్చుటలో సాటిలేనిదని పొరొందుటచే విడువక వాడుచున్నారు.

వాటర్‌బరీస్ కాంపౌండ్‌లో ముఖ్యమైన పోషక పదార్థములు కలసియుండుటచే సౌఖ్యప్రదమగు జీవితమును ప్రసాదించి మీ కుటుంబమునకు అవుపరమైన అదనపు శక్తిని చేకూర్చును

వాటర్‌బరీస్ కాంపౌండ్ ఎడతెగని దగ్గు, పడిశములు, శ్వాసకోశపు రుగ్మతలను నివారించును, వ్యాధినుండి త్వరితముగా కోలుకొనుటకు డాక్టర్లు దీనిని సిఫారసు చేయుచున్నారు.

సంపాదకవర్గం: కాలాపాక చంద్రమౌళి (అధ్యక్షులు), కాట్రగడ్డ కాశీపతిరావు, పి. మూర్తి, విశాలాంధ్ర విద్యాభివృద్ధి సమితి తరఫున ఎడిటర్ (ఇంచార్జ్ అండ్ పబ్లిషర్), కాట్రగడ్డ కాశీపతిరావు, స్వతంత్ర అచ్చు (ఇంచార్జు), విజయవాడ - 3.